నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శనివారం 14-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 141 రూ॥ 6.00


ఇతని గోడౌన్ ఎక్కడ బస్తాలు ఎక్కడ?


## తన బస్తాలను "గణపతి రెడ్డి" బస్తాలుగా చూపించిన ఆ వ్యక్తి ఎవరు?

ఎపిసోడ్-3

ఎక్స్‌క్లూసివ్ exclusive

రేపటి మీ "నేటిధాత్రి" లో ఎక్స్‌క్లూజివ్‌గా

# మిల్లులో మెక్కుడు...గోదాంలో బుక్కుడు.. ఎపిసోడ్-2





# గోదాం.... గోల్ మాల్!

EFFECT నేటిధాత్రి ఎఫెక్ట్





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


# నేటిధాత్రి వార్తకు 12 గంటల వ్యవధిలో కదిలిన యంత్రాంగం


నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి TELUGU DAILY
గురువారం 12-09-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 139 రూ॥ 6.00
తన బస్తాలను "గణపతి రెడ్డి" బస్తాలుగా చూపించిన ఆ వ్యక్తి ఎవరు? ఎపిసోడ్-2
రేపటి మీ "నేటిధాత్రి" లో ఎక్స్‌క్లూజివ్‌గా
మిల్లులో మెక్కుడు...గోదాంలో బుక్కుడు.. ఎపిసోడ్1
T.S. CIVIL SUPPLIES BHAVAN
సివిల్ సప్లయ్ శాఖ మిల్లర్ల చేతిలోనే
ఇదే నా గోడౌన్ ఇవే నా బస్తాలు
గోదాం.... గోల్ మాల్!
రైస్ మిల్లర్ల నయా దందా!
మరి ఇతని గోడౌన్ ఎక్కడ బస్తాలు ఎక్కడ?
ఎంక్వైరీ ఆఫీసర్లు
అవినీతి అధికారులు
ఎంత మంది మిల్లర్లకైనా గోడౌన్ ఒక్కటే. ఏటా వందల కోట్లు మాయమే.
మంత్రికి కూడా లెక్కలు చెప్పరంతే. రెడ్డి గారితో చేతులు కలిపి కమిషనర్‌నే బురిడీ కొట్టిస్తారంతే.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




- వెంటనే ఎంక్వైరీకి ప్రభుత్వ ఆదేశాలు.
- కమిషనర్ నుంచి కలెక్టర్‌కు ఆదేశాలు.
- సివిల్ సప్లయ్ అధికారులపై కలెక్టర్ సీరియస్.
- అధికారులలో మొదలైన ఆందోళన.
- గతంలో ఇచ్చిన రిపోర్ట్ కరెక్టే అంటే ఓ తంటా!
- కొత్త రిపోర్ట్ ఇస్తే ఉద్యోగాలకు గుదిబండ!

## నేటిధాత్రి కథనంతో ఉలిక్కిపడిన పౌరసరఫరాల శాఖ.



- ఈ సమస్య ఒక్క జిల్లాది కాదు.
- ఏ ఒక్క మిల్లర్ సుద్దపూస కాదు.
- ఇంత కాలం గుట్టుగా సాగింది.
- నేటిధాత్రి దృష్టికి రావడంలో వెలుగులోకి వచ్చింది.
- నేటిధాత్రి పరిశోధనలో విస్తుపోయే అంశాలున్నాయి.
- తెలంగాణ వ్యాప్తంగా కొన్నేళ్లుగా గుట్టుగా సాగిస్తున్నారు.
- ప్రభుత్వాన్ని నిండా ముంచుతున్నారు!
- ఈ వ్యవహారం అధికారులకు తెలియకుండా జరుగుతున్నది అసలే కాదు.
- అధికారుల పూర్తి సహకారంతోనే జరుగుతున్న దోపిడీ.
- అదే శాఖ అధికారులతో ఎంక్వైరీ అంటే దొంగల చేతికి తాళాలివ్వడమే.
- ఇంత కాలం మిల్లర్ల అక్రమ సంపాదనకు సహకరిస్తున్నదే అధికారులు.
- ప్రభుత్వానికి మాయమాటలు చెబుతున్నారు.
- ప్రభుత్వం పూర్తి స్థాయి దృష్టి పెడితే తప్ప ప్రక్షాళన కాదు.
- ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు ఖజానాకు చేరవు.
- మిల్లర్లు చెబుతున్న మాటలు బూటకాలు.
- నష్టపోతున్నామన్న మాటలు నిజం కాదు.
- ప్రభుత్వం ఉదారతను అలుసుగా తీసుకున్నారు.
- దోపిడీకి ఎగబడి కోట్లు గడిస్తున్నారు.
- అధికారుల సహకారంతో బియ్యం బుక్కేస్తున్నారు.
- లెక్కలకు సున్నా చుట్టేస్తున్నారు.

## అడకత్తెరలో ఇరికిన ఉద్యోగులు.

- హుటాహుటిన రహస్యంగా గోదాం పరిశీలనకు రంగంలోకి దిగిన అధికారులు.
- నివేదిక ఎప్పుడు ఇస్తారు?
- ఎంత కాలంలో రిపోర్ట్ తయారు చేస్తారు!
- జాప్యం చేసి చేతులు దులుపుకుంటారా!

## రాష్ట్రవ్యాప్త మిల్లర్ల బాగోతాలు త్వరలో


పూర్తి వార్త 12వ పేజీలో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం 14-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 141 రూ.. 6.00

# ఎమర్జెన్సీని తలపించేలా
# కాంగ్రెస్ పాలన



- ఈ దాడుల కుట్రదారు రేవంత్ రెడ్డిన
- రేవంత్ విసిరే రాళ్లు.. కేసీఆర్ ప్రభుత్వానికి పునాది రాళ్లు
- గుడ్డిగా రేవంత్ మాటలను ఫాలో కాకండి..
- డీజీపీకి హరీశ్‌రావు సూచన

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపించేలా ఉందని, ఈ దాడుల కుట్రదారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కోకాపేటలోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనికి కారణం ఎవరైనా ఉన్నారంటే రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డినే. చేసిందంతా చేసి ఇవాళ సీఎం శాంతి భద్రతల మీద రివ్యూ చేస్తారట. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడానికి కఠినంగా వ్యవహరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ ప్రెస్‌నోట్స్ ఇచ్చారు. నిన్న అరికెపూడి గాంధీకి అడిషనల్ డీసీపీని ఎస్కార్ట్‌గా పెట్టి 8 పోలీసు స్టేషన్లు దాటించి కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి చేయించారని హరీశ్‌రావు తెలిపారు.

### ఎవరి మీద దాడులు చేయాలని రివ్యూలు చేస్తారా..?

నిన్న లా అండ్ ఆర్డర్ ఏమైంది%?% నిన్న గాంధీని ఆపొచ్చు కదా..? నిన్న ఆయనను ఆపి ఉంటే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినేదా..? మరి ఎనిమిది పోలీసు స్టేషన్లు దాటించి, కౌశిక్ రెడ్డి ఇంటి లోపలికి పంపించి దాడి చేయించారు. మరి నిన్న ఎందుకు యాక్ట్ చేయలేదు. దీనికి కారణం సీఎం, డీజీపీ

7 లో




# శాంతిభద్రతలపై
# రాజీ ప్రసక్తి లేదు

- ప్రభుత్వాన్ని అస్థిర పరచే కుట్రలో బీఆర్ఎస్
- శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిదే
- డీజీపీకి సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం

7 లో



# సీఎం సహాయనిధికి
# విరాళాల వెల్లువ

సీఎం రేవంత్‌ను కలిసి చెక్కులు అందచేత

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు కలిసి వరదసాయంపై తమవంతుగ ఆచెక్కులను అందచేశారు

7 లో

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల
# హౌజ్ అరెస్టులు

- ప్రజాపాలనలో ప్రతిపక్షాలపై దాడులు దారుణం
- ఎమర్జెన్సీ రోజులు అమలవుతున్నాయన్న కేటీఆర్



**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు

7 లో



- సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నడు..
- ఇక నుంచి నేను VS రేవంత్‌రెడ్డి : పాడి కౌశిక్‌రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఉండకపోతే ఇవాళ రేవంత్‌రెడ్డికి సీఎం పదవి దక్కేదా..? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రం సిద్ధించకపోతే అసలు తెలంగాణ సీఎం అనే పదవే

7 లో

## రేవంత్‌రెడ్డికి సీఎం పదవి
# కేసీఆర్ పెట్టిన భిక్ష



# మానవీయ కోణంలో
# తెలంగాణను ఆదుకోవాలి

మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కేంద్ర బృందం భేటీ అయింది. సచివాలయంలో మంత్రి,

7 లో

# తెలుగు ప్రజలకు
# ప్రధాని చవితి కానుక



- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ

7 లో

# నిబంధనలు లేకుండా
# తక్షణ నిధుల సాయం

- వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించినట్లు వెల్లడి
- తెలంగాణ వరదనష్టంపై కేంద్ర బృందంతో చర్చలు
- ఇటీవలి వరద నష్టంపై శాశ్వత పరిష్కరానికి వినతి
- సచివాలయంలో కేంద్ర బృందంతో సీఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు

7 లో




## స్కూళ్లకు వరుస
# సెలవులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక

7 లో



## బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను
# దర్శించుకున్న మంత్రి తుమ్మల

**జోగులాంబ గద్వాల, నేటిధాత్రి :**
అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకు న్నన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు మంత్రికి అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## ముగింపు దశకు చేరుకున్న
# గణేష్ ఉత్సవాలు

- 25వేలమంది పోలీసులతో నిమజ్జన బందోబస్తు
- 17న నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- 1.30 గంటలకల్లా ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం
- అధికారులతో సమీక్షించిన సిపి సివి ఆనంద్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
నగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.



నేటిధాత్రి®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం




Saturday 14-9-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 141 Rs 6.00




# Fraud Business In The Name Of Godowns!



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- •Rice Millers new 'danda' in the name of godowns
- •Civil Supplies department is in the hands of millers
- •Ne trends in rice 'danda'
- •Others rice is being shown in once account
- •Are they misguided the inquiry officers?
- •Are they getting support from officials?
- •Problem lies with only one godown
- •Entire millers showing only one godown
- •Years together this 'danda' has been continuing
- •Officials knows well about this fraud
- •They are habituated to the bribes given by those millers
- •These secrets well known to officials
- •The incident came into limelight in Warangal is just one example
- •Lower official are experts in misguiding the higher officials
- •Every year hundrends of crores misguiding
- •Misusing thousands of crores and crying for justice
- •70% mills are bogus •Only 30% mills are genuine
- •Showing bogus licence and resort to plunder
- •With the support of officials years together exploiting is going on
- •Some ring masters in districts are coverts for officers
- •Officials are working for the benefit of millers

HYDERABAD,NETIDHATHRI:

The corrupt people always search for new ways to plunder money to accumulate it for their future generations. In general there lies investment, income and profit in any business. But the business running by millars is unique in nature. There is no need of investment of single paisa and construction of either godowns or mills! Just required a certificate showing the person posses rice mill. This is enough to continue their business 'danda'. Just by showing one godown to the officials, can continue your illegal business activity without any interruption. This is the rice business trend is being continued in Telangana state.

Anybody if learnt about the nature of illegal rice business is running in Telangana state will definitely fell in great astonishment. Recently with one incident this entire episode of illegal business gets exposed. Since ten years the state government unaware of this business, even present government also doesn't have any information regarding to this business. Really speaking the government is not concentrating on the prevailing faults in the milling business. Millers are able to continue this business with secret understanding among them, which till now not exposed outside. This illegal business is causing heavy loss to the government exchequer due to large number of business men showing themselves as millers even though they won't have any mill on their own. They are showing the godowns which are not belong to them, with secret understanding with other godown owners.

The fraudulent men always busy in searching new ways to earn huge money in shortcut methods. Milling business becomes once such short route to earn lot of money without taking any risk. Here there is no place for capital, income and profit which is very common for every business. Here presents only counting the profits. How it is possible? If a business man is able to show a certificate that he owns a mill, he can be treated as miller. For this purpose there is no need for him to have a rice mill. Like this one can become a mill owner without having mill. Of course without assistance from the officials this is not possible. Officials only train them how to show wrong accounts! Without such cooperation from district officials this fraud activity is not possible for any business man. If anybody files a complaint, officials respond like responsible duty masters and complete their verification and give clean cheat to the business man on whom complaint is made. Then the higher officials also felt the complaint received might be false one! Like that entire episode ends with positive reports on papers but in field what happens is totally reverse to these reports.

There are allegations that such type of 'danda' has been continuing in all over Telangana State. Recently one Reddy belongs to united Warangal district on whom complaint received by officials conducted inspection in one godown which shown as belong to him. This Reddy is originally not a miller but shown himself as a miller. Officials also went for inspection in the godown shown by him where the paddy bags stock is said to be stored. Finally officials gave clean cheat to him and written that all paddy bags stock left intact. There are allegations that this is the godown present nearby to Warangal which every time protecting such business men who considered as millers when ever occasion arises. If you observe the situation there prevails a doubt if millers are in the hands of officers or officials are working for millers. Till now there is no single incident of action taken by the Civil Supplies department on the complaints received on fraudulent millers. It remains open secret that the fraudulent officers have strong connections with such millers.

These officials are giving receipts on mills those actually not present. They are totally extending their support to such business men. They know well that bills are issuing regarding to one godown to all required millers. It is astonishing that how they are able to keep secret about such fraud without leaking to higher officials? Even political leaders also unaware of such illegal activity because there were no occasions they raise this issue. This shows how these officials are playing their role with utmost care without exposing this 'danda'. Really speaking the number of mills are more than the number of millers in Telangana. Actually number of millers should be higher in number than mills because of partnerships. This shows how these bogus millers are continuing their illegal business in the state. Not only that it said that in Telangana only 30% millers are original and remaining 70% millers are fraud. This shows how these people are creating loss to exchequer of the government. Even now if the present rulers keep an eye on these frauds can prevent thousands of crores loss to the government. Such amount is useful for implementing various developmental and welfare schemes. The first task before the government is to eliminate such fraudulent millers. This is essential to prevent the rampant corruption among officials.

Scan QR to hear and read this news in our Netidhatri

నిఖార్సయిన వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి ®
TELUGU DAILY




Saturday 14-9-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 141 Rs 6.00



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# Two Casts Caused For The Destruction Of Tanks






They occupied lands as they like


Hyderabad filled with two caste people of Andhra

## Tanks gone under the clutches of 'cast tag line' business people

- NTR was main cause for migrations from Andhra
- Chandrababu encouraged indiscriminate migrations
- YS Rajasekhar Reddy turned Hyderabad like mud
- In the name SEG, tanks occupied in unrestrained manner
- In the name of real estate Telangana squeezed by Andhra people
- They sold out Telangana lands for the development of Andhra
- All tanks surrounding Hyderabad encircled by encroachers
- United rulers were main cause for this plight
- Kasu Brahmananda Reddy started
- NTR opened windows
- Chandrababu opened the main doors
- YSR dismantled the structure of Hyderabad
- Leaders belong to these casts were in power was the main cause
- With the support of those leaders land encroachments continued indiscriminately
- In the name of brand image they built multi stored buildings in encroached lands of tanks
- Till then these two cast people used to migrate Chennai
- The leaders turned them towards Hyderabad
- The beauty of Hyderabad totally collapsed with these occupants
- Now there is no place for Telangana poor people in Hyderabad
- Tanks and ponds totally disappeared with encroachments

HYDRABAD,NETIDHATHRI:

The destruction made by two cast people now became bane for the people of Hyderabad. One particular cast people once confined to Khammam district now reached Hyderabad. Gradually grab the authority and made encroach ments into the lakes and ponds in step by step manner finally succeeded in making disappear them. In the name of 'self respect of Telugu people' this cast which grabbed the power plundered the Telangana state. Because of these two casts the existence of Telangana totally dismantled. Finally Telangana people turned into second grade one. Actually speaking this exploitation started from the tenure of late Kasu Brahmananda Reddy. When Telugu Desam came into power, NTR had made Gandipet his residence and facilitated his cast people to occupy the lands in surrounding areas. Hyderabad surrounding lands were gone into the hands of a particular cast people during the tenure of Chandrababu Naidu. Seemandhra + cast card turned into brand to grab the lands like cake. Muralimohan like small actor transformed into milliner only because of cast card along with the support extended by Chandrababu. Such people occupied government lands, tanks and other water bodies in indiscriminate manner. With all such acts, Hyderabad lost its vitality and gradually fell as victim of pollution. Now if you look into Hyderabad everywhere you observe the people belong to these two casts of Seemandhra. The friends and relatives of the leaders of Seemandhra have made constructions in the lands they encroached. In those days the officials also belong to Andhra region, they also facilitated such occupation with their extended cooperation. Like that every place Hyderabad has gone under their encroachment. With all these acts the beauty of Hyderabad totally disappeared and transformed into concrete jungle. Nalas, assigned lands, ponds, tanks, lakes all have gone under occupations. Once upon a time banjara hills and Jubilee hills were famous for their nature beauty. Now two hills totally disappeared. In those days Telangana people didn't want to come and settle in Hyderabad because this capital city lies nearer to them. This was the main reason for Telangana leaders for not shown any interest to accumulate properties in Hyderabad. At the same time these leaders were habituated to work under Seemandhra leaders. With the great desire to attain posts they have forgotten to ask about un-justice caused to Telangana.



Telangana leaders who wanted to run their politics in united Andhra Pradesh gradually lost their identity due to the domination of Andhra politics. Those remaining leaders adjusted themselves and continued to become tails of Andhra leaders. So their role confined to get any post and to become satisfy with the post they got. Like that they transformed like parasites or satellites to the Andhra politics. The Andhra leaders successfully utilised the weakness of Telangana leaders and continued their exploitation of this region. During the time of Congress rule, some Telangana leaders used to appear in politics. With the advent of Telugu Desam, total domination transferred to a particular cast and the presence of Telangana leaders reached to the stage of disappearance. Those who don't know about self respect joined Telugu Desam and began to prise NTR for their political gain. During the time of Chandrababu, Telangana leaders reached to a stage in which they were unable to raise either their voice or head. Like that Chandrababu successfully destructed the back bone of Telangana leadership. During the tenure of YSR Telangana leaders totally transformed like festival image of deity of a temple. The Seemandhra leaders became successful in implementing the divide and rule policy among Telangana leaders to keep them silence on Telangana issues. Under united rule Palamuru transformed like desert and Telangana lands turned like fallow lands. Entire region subjected to face famine conditions. The lands surrounding Hyderabad distributed like cakes with lowest prices. Like that lakhs of acres of land gone under the hands of seemandhra people. During Kakatiyas, they transformed Telangana rich in agriculture by connecting the tanks in chain system. Nizam rulers made Hyderabad as international city. Under the United rulers Hyderabad totally lost its previous identity and transformed into polluted city.

Could not live as second group people in Madras these people came out of Tamil Nadu and began to cheat the Telangana people in the name of Telugu language and finally after the formation of united Andhra Pradesh, they began to show their original face. In the name of linguistic state they squeezed Telangana. Occupied tanks, ponds and nalas and made illegal constructions in indiscriminate fashion. In previous Hyderabad never faced water scarcity. With the entry of Telugu Desam destruction of Hyderabad began. A particular cast people who were in Andhra leading normal life, came to Hyderabad and became milliners. They put entire Telangana politics under their control used opportunistic leaders of this region for their benefit. The destruction of Hyderabad started from NTR and reached to peak level under the rule of Chandrababu. Once upon a time there were 4500 lakes around Hyderabad. All of them were fresh water lakes. Even Hussain Sagar also once it was fresh water lake. Now how it is everybody knows well. Those who migrated from Andhra region not only destructed the city but also the culture of Telangana. Those rulers destroyed the existence of Telangana. They shifted the income of Telangana for the growth of Andhra Pradesh. Large number of Andhra people occupied the areas of various tanks and constructed their houses. Along with leaders from seemandhra, one particular cast people spread in city and purchased lands with cheap rates under the rule of Chandrababu. They started Real business and took bank loans and became milliners in their business.

At first they have made propaganda against Telangana that the lands here are not suitable for cultivation. Gradually they began to purchase lands near river catchment areas with cheaper rates and spread in key areas in Telangana. The local Telangana farmers turned into landless labour. Entire this episode continued with systematic planning. Realising this situation Telangana people resort to agitation in which thousands of people lost their lives. KCR ignited the sentiment among the Telangana people and launched Telangana movement. Finally he got success in achieving separate state. After coming to power he forgotten all of his assurances and continued his policies in favour of them. Even important contracts were given to seemandhra persons. Due to real estate business thousand tanks were faced destruction. Even he announced Dharani, it could not stopped the occupation of tanks. In the name of implementation of welfare schemes he continued to sell the government lands and the areas of tanks. With these acts, illegal constructions spread like mushrooms. Now, Revath Reddy came to power and began his action against the illegal construction those made by occupying the buffer zones and tank areas. City residents are appreciating the action of Revanth Reddy and extending their full support to the government. If all the ponds restored those disappeared under illegal constructions Hyderabad will never face water problem. The city never inundated with flood water like Chennai and Bangalore.

Scan QR to hear and read this news in our Netidhatri

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
14-09-2024 శనివారం

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీప్రగతి విద్యార్థి

**రామడుగు, నేటిధాత్రి:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన శ్రీప్రగతి పాఠశాల పదవ తరగతి విద్యార్థి దండవేణి రామ్ తేజ్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 14 తేదీ హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధా కృష్ణ తెలియజేశారు. ఈసందర్భంగా విద్యార్థి దండవేణి రామ్ తేజ్ ను ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి, పిఈటిలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.



# పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

**జమ్మికుంట, నేటిధాత్రి :**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరక పూడి గాంధీ దాడి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతుగా హైదరాబాద్ కు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నగంటి సంపత్, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతోనే టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలపై దాడులు జరుగుతున్నాయని ధ్వజమె త్తారు. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగానైతే పోరాట ప్రతిమతో రాష్ట్రాన్ని సాధించామని, అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను బయట ప్రచారం చేస్తూ మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గద్దెనెక్కించేంతవరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. పోలీసులు సైతం అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకు తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అదేవిధంగా ఇల్లందకుంట, వీణవంక మండల కేంద్రాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో కౌన్సిలర్లు గాజుల భాస్కర్, పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, వీణవంక మండల మాజీ సర్పంచ్లు నీల కుమారస్వామి, పోతుల నరసయ్య, అడిగోప్పుల సత్యనారాయణ, పొదిల రమేష్, ఒరేం భాను, క్రాంతి,మధు,మల్లారెడ్డి, కాంత రెడ్డి,సారయ్య, సదయ్య , కుమార్, రఫీ ఖాన్, రాకేష్ తో పాటు తదితరులను అదుపులోకి తీసుకున్నారు.



# వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చే వరకు పోరాటం ఆగదు

- మలిదశ పోరాటానికి వరద బాధితులు సిద్ధం కావాలి
- వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని ఈనెల 20వ తారీకు ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయండి
- రెవెన్యూ వారు గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి వరద బాధితులు కుటుంబాలను గుర్తించాలి
- గతంలో రెవెన్యూ వారు వరద బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- మండలంలో రెవెన్యూ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెవిన్యూ వారు సర్వే చేసి బహిర్గత పరచాలి
- వరద బాధితులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత నాడు పోరాటంలో భాగస్వామ్యం అయిన కాంగ్రెస్ పార్టీ కుడా తీసుకోవాలి
- వరద బాధితుల పోరాటానికి రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు ప్రముఖులు ప్రజా ప్రతినిధులు అండగా నిలవాలి
- సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) పార్టీ అండ్ వరద బాధితుల పోరాట సంఘం




**భద్రాచలం, నేటిధాత్రి :**


చర్ల మండల కేంద్రంలో ఉన్న డివికె భవన్లో వరద బాధితుల పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వరద బాధిత పోరాట సంఘం గౌరవ అధ్యక్షులు సిపిఐఎంఎల్ (మాస్ లైన్) ప్రజాపంథా పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ గత సంవత్సరం నాటి ప్రభుత్వం ఉన్నప్పుడు వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని అనేక సందర్భాల్లో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఆ సందర్భంగా అధికారులు గ్రామస్థాయిలో వరద బాధితులను గుర్తిస్తామని సర్వే చేస్తామని చెప్పారు అంతేకాకుండా ప్రభుత్వ భూమిని గుర్తించి వరదా బాధితులు అందరికీ మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు గత %ఎతీం% ప్రభుత్వం వరద బాధితుల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించలేదు గత ప్రభుత్వం వరద బాధితుల సమస్య పరిష్కరించడంలో ఘోరాతి ఘోరంగా విఫలమైందని అన్నారు అందువల్లనే అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించారు అందువలన క్యాలెండర్లో సంవత్సరం తేదీ మారింది అధికారులు మారారు ఇప్పుడు ప్రభుత్వాలు కూడా మారాయి కానీ ఇప్పటివరకు రెవిన్యూ వారు ఇచ్చిన హామీ గ్రామస్థాయిలో సర్వే జరగలేదు ప్రభుత్వ భూమిని గుర్తించలేదు వరద బాధితులకు భూమి కూడా ఇంటి స్థలం కూడా ఇవ్వలేదు ఈ నిర్లక్ష్యాన్ని వరద బాధితుల పోరాట సంఘం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం ఆనాడు వరద బాధితులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి వివిధ పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు మద్దతు తెలిపారని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటంలో భాగస్వామ్యం అయ్యిందని అన్నారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంది కాబట్టి వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని తెలిపారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో వరద బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని మేము ఆశిస్తున్నాము నమ్ముతున్నాము ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి వరద బాధితులను బాధిత కుటుంబాలను గుర్తించాలని ప్రభుత్వ భూమిని సర్వే చేసి బహిర్గత పరచాలని తద్వారా వరద బాధితులకు మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం దక్కేంతవరకు వరద బాధిత పోరాట సంఘం సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఈ విషయంలో వెనకడుగు వేసేది లేదని తెలియజేశారు ఈ డిమాండ్ల పరిష్కారం కోసం అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వానికి సమస్య తీవ్రతను తెలిపేందుకు ఈనెల 20వ తారీకు శుక్రవారం రోజున ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా మరియు దరఖాస్తు దరఖాస్తు చేయు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు వరద బాధితులు తమ సమస్య పరిష్కారం కోసం మలిదశ ఉద్యమానికి సిద్ధం కావాలని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఏదైతే గతంలో ఈ పోరాటానికి మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు యువకులు, విద్యార్థులు మేధావులు ప్రముఖులు తదితర ప్రజలందరూ కూడా ఈ వరద బాధితులకు అండగా నిలబడాలని మద్దతు ఇవ్వాలని కోరారు...

ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ చేన్నం మోహన్ పూజారి సామ్రాజ్యం ప్రశాంత్ గౌర్ల నాగమణి పురిటి సుశీల, కుమారి, దేవి, మంగ, రాణి ,సరోజినీ ,సూరమ్మ రవి,పున్నారావు గూడపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కోతులతో అడలెత్తిపోతున్న విద్యార్థులు

**భూపాలపల్లి కేజీబీవీ పాఠశాలలో ఘటన**





**భూపాలపల్లి, నేటిధాత్రి :**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు లో కేజీబీపీ బాలికల పాఠశాల అండ్ హాస్టల్స్ లో కోతులు విపరీతంగా వచ్చి విద్యార్థులను కరవడానికి వస్తున్నాయి దీనితో విద్యార్థులు హాస్టల్ లోపలికి వెళ్లాలంటే అడలెత్తిపోతు న్నారు కనీసం ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ కమిషనర్ స్థానిక అధికారులు స్పందించి కోతులను పట్టాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ఘటనపై హాస్టల్ వర్కర్ ను వివరణ అడగగా కోతులు హాస్టల్లోకి సాయంత్రం కానీ మధ్యాహ్నం టైంలో కానీ వచ్చి విద్యార్థులను అన్నం తినకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి కోతులను కొట్టడానికి వెళితే కర్వడానికి వస్తున్నాయి భయంతో మేము పరుగులు తీస్తున్నాం కావున స్థానిక మున్సిపల్ కమిషనర్ అధికారులు స్పందించి మా హాస్టల్ కు కోతులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం గతంలో కూడా కోతులు వచ్చి ఒక ఆయమ్మను ఖర్చు నాయి దానితో ఆమె ఆసుపత్రి పాలు అయినది.

# ప్రజాపాలన పేరుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులా

- మీ పాలన మీద నమ్మకం ఉంటె రాజీనామా చేపించండి..
- అభివృద్ధి కోసం తెల్లం పార్టీ మారితే తెచ్చిన అభివృద్ధి నిధులు ఏమిటో చెప్పాలి...
- రేగా కాంతారావు మాజీ ఎమ్మెల్యే. ..

**భద్రాచలం, నేటిధాత్రి :**

ఇది అప్రజాస్వామ్యం ఇది పిరికిపందల చర్య దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి కాలేదని దేవుని కండువా అని మాట్లాడటం ఇంతకన్నా దుర్మార్గం ఏమన్నా ఉందా సిగ్గుచేటు అని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఇంటిపైన దాడి... ఖమ్మం వరద బాధితులను పరామర్శించ డానికి వస్తే కారు పైన ... దాడి చేసిన కాంగ్రెస్ గుండాల పైన ఎందుకు చట్ట ప్రకారం చర్య తీసుకోలేదు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి...పథకం ప్రకారం %దీ=ూ% నాయకులపై దాడిచేసుడు సిగ్గుమాలిన పని దీనికి కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలి.... దాడులు మాకు చేతకాక కాదు మానా యకుడు ఆదేశిస్తే అగ్నిగుండమే ... ఈ సిగ్గుమాలిన పనులవలన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుంది...అల్లర్లు జరుగుతే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా ....పది సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ మళ్లీ కాంగ్రెస్ కుట్రలకు బలవుతుంది శాంతి భద్రతలు కాపాడలేని ప్రజాపాలన ఎందుకు ఇది రాష్ట్ర భవిషత్ కు మంచిది కాదు ...ఈ కాంగ్రెస్ గుండాల దాడులన్ని సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుచున్నాయి సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి... రాష్ట్ర భవిషత్ కాంగ్రెస్ నాయకుల చేతిలో మల్లోసారి బలపుతుంటే చూస్తూ ఊరుకోం తగిన గుణపాఠం ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటాము సీఎంకి దమ్ముంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యే లను రాజీనామా చేపించి మళ్లీ గెలవండి చూద్దాం...అధికారం ఎవరికీ సొత్తుకాదు భవిషత్ %దీ=ూ% పార్టీ దే దమ్ముంటే రాజీనామా చేపియ్యండి తేల్చుకుందాం...మీ తాటాకు చప్పుళ్లకు %దీ=ూ% బయపడదు ప్రజాక్షేత్రంలో దేన్నైనా ఎదుర్కొనుటకు సిద్దంగా ఉన్నామని అన్నారు...అభివృద్ధి కోసం తెల్లం వెంకట్రావు పార్టీ మారితే నియోజకవర్గ అభివృద్ధికి ఏమి నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగా తెలియపచాలని అన్నారు. ఈ సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్. మనే రామకృష్ణ. గోడవర్తి నర్సింహమూర్తి. సాగి శ్రీనివాసరాజు. ఆకోజు సునీల్ కుమార్. ఉడత రమేష్. దానియేలు ప్రదీప్. యువరాజు. ఐనాల రామకృష్ణ. ప్రకాష్. అనిల్ నాగరాజు. రాణి. ఏడుకొండలు తదితరులు ఉన్నారు..



# చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఎర్రబెల్లి పున్నం చందర్ రావు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని వనం దేవేంద్ర-భద్రయ్య దంపతుల కుమార్తె చి: లాస్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు చిన్నారిని ఆశీర్వదించారు. లాస్య నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు.



# ప్రజల కోసమే... మీ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, నేటిధాత్రి :**

ఒక్కో బస్తీలో ఒక్కో బాధ... ఒక్కో ఇంట్లో ఒక్కో కష్టం... ప్రభుత్వ సహాయం కోరే వారి దగ్గర నుండి సర్కార్ ఆఫీసుల్లో పెండింగ్‌లో ఉన్న పనుల వరకు. పేదలకు సహాయం అందినప్పుడే నిజమైన ప్రజా పాలన. సీఎం రేవంత్ రెడ్డి వెన్నుతట్టి ఇచ్చిన ప్రోత్సహం,నా ఉప్పల్ నియోజకవర్గ ప్రజల నమ్మకంతో నిత్యం ప్రజల కష్టాలు తీర్చే మహా యజ్ఞం కొనసాగుతోంది.ప్రతి రోజు ఎంతో ఆశతో వచ్చేనా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటా.వారి కష్టాలు తీర్చే ప్రయత్నం చేస్తూనే ఉంటా



# కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**నస్పూర్ మంచిర్యాల, నేటిధాత్రి :**

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వినాయకుని వద్ద కాలనీకి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమాన్ని నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో గౌరీ దేవిని ప్రార్థిస్తూ ఇంటి యజమాని మరియు కుటుంబ సభ్యులు అంతా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని కాలనీ అంతా ఆనందాగా ఆరోగ్యాలతో వెలుగొందాలని గౌరీ దేవిని కాలనీ మహిళలందరూ భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ మహిళలందరూ పాల్గొని గౌరీ దేవి కృపకు పాత్రులు అయ్యారు.



# ఎయిడ్స్ నియంత్రణకు సమిష్టిగా కృషి చేద్దాం

**జమ్మికుంట, నేటిధాత్రి :**

ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు సమిష్టిగా కృషి చేద్దామని హుజురాబాద్ లో పనిచేస్తున్న డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ బత్తుల బబిత అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్ లో గల లేబర్ కాలనీలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బబిత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేయడంతో పాటు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఎయిడ్స్ అనే వ్యాధి రాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు ముందస్తుగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. చాలామంది ఎయిడ్స్ వ్యాధిపై పూర్తిగా అవగాహన లేకుండా వ్యాధి సోకిన వారు కొన్ని వనమూలికలకు సంబంధించిన గుళికలు వాడడం జరుగుతుందని, వ్యాధి వచ్చినవారు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినట్లయితే రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధికి ఇచ్చే మందుల వల్ల వ్యాధిని కలగజేసే కారకం అభివృద్ధి చెందకుండా అదే స్థితిలో ఉండే విధంగా మందులు పనిచేస్తాయని వెల్లడించారు. 2030 వరకు ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జయ బోర్వెల్స్ యజమాని లింగయ్య, శ్రీనివాస్, రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల అభ్యున్నతి కోసం ఏఐటీయుసి పనిచేస్తుంది

- రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారమే ప్రమోషన్లు
- లాభాల వాటా దీపావళి బోనస్ గతం కంటే పెరిగే విధంగా కృషి.
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**

రాజకీయంగా మిత్రపక్షంగా ఉన్నప్పటికైనా కార్మిక అభ్యున్నతే లక్ష్యంగా ఏఐటీయూసీ పనిచేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో రాజకీయ జోక్యం గత ప్రభుత్వంలో ఎక్కువైందని ఎన్నికల విషయంలో కోర్టుకు వెళ్లి సింగరేణిలో ఎన్నికలు పెట్టే విధంగా ఏఐటీయూసీ కృషి చేసిందని పేర్కొన్నారు. గుర్తింపు సంఘంగా గెలిచి కార్మికుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని రెండు సంవత్సరాల గుర్తింపు సంఘంగా ఈనెల తొమ్మిదిన హైదరాబాదులో అగ్రిమెంట్ పత్రం తీసుకోవడం జరిగిందని, దాన్ని యాజమాన్యంతో మాట్లాడి నాలుగు సంవత్సరాలకు పెంచే విధంగా చూస్తామని తెలిపారు. కార్మిక సమస్యలు పరిష్కరించడానికి రెండేళ్ల కాల పరిమితి సరిపోదని ఆ కాలం పరిమితిని పెంచే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. మిత్రపక్షాల సంఘాలు గతంలో టీబీజీకేఎస్ 13 సంవత్సరాలు పాలించిందని అప్పుడు గుర్తుకు రాలేదా అని సూటిగా ప్రశ్నించారు. గుర్తింపు పత్రం అందజేయడంలో యాజమాన్యం తప్పిదమేనని గుర్తింపు సంఘం పత్రం లేకపోవడం వల్ల స్ట్రక్చర్ మీటింగ్ లు జరగకుండా కార్మిక సమస్యలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు పోతామని తెలిపారు. అదేవిధంగా లాభాల వాటా దసరా దీపావళి బోనసులపై మారుపేర్ల ను వన్ టైం సెటిల్మెంట్ గా సరిచేయడం కోసం త్వరలోనే సింగరేణి యాజమాన్యాన్ని కలిసి గతం కంటే మెరుగైన లాభాల బాట వచ్చే విధంగా ముఖ్యమంత్రిని కలవడం జరుగుతుందని వివరించారు. గుర్తింపు సంఘంగా గెలిచిన నుండి రెండు సమస్యలను ఇప్పటికే పరిష్కారం చేయడం జరిగిందని అందులో సింగరేణి స్కూల్లలో సిబిఎస్ సిలబస్, బదిలీ వర్కర్స్ ప్రమోషన్‌లను అమలు సాధించడం జరిగిందని తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో 693 ప్రమోషన్లు వచ్చాయని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అమలు చేస్తామని వివరించారు. అన్ని రకాల కులాలకు న్యాయం జరిగే విధంగా చట్ట ప్రకారం అమలు చేస్తామని పేర్కొన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం వారి సంక్షేమమే ధ్యేయంగా గుర్తింపు సంఘంగా పని చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మాతంగి రామచందర్, నూకల చంద్రమౌళి, చంద్రయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్కు వచ్చిన కొత్త పత్తి

**జమ్మికుంట, నేటిధాత్రి :**

జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గాండ్ల మొగిలి రెండు బస్తాల కొత్త పత్తిని తీసుకొని వచ్చాడు. ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన పత్తిని అమ్మకానికి సాయి కృష్ణ ట్రేడర్స్ అర్ ది కమిషన్ మర్చంట్ కు తీసుకొని రాగా ఆ పత్తిని నిఖిల్ కాటన్ ట్రేడర్స్ వ్యాపారులు క్వింటాకు 7119 రూపాయల చొప్పున కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం పండిన కొత్త పత్తిని మార్కెట్‌కు తీసుకొని వచ్చిన రైతు మొగిలిని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి రాజా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ రైతులు పండిన పంటను నేరుగా మార్కెట్కు తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలని రానున్న రోజుల్లో సిసిఐ సైతం కొనుగోలు చేయడం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బందితో పాటు ఖరీదారులు ,అర్థిదారులు గుమస్తాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
14-09-2024 శనివారం



## యువత వినాయక నిమర్జనం భక్తిశ్రద్ధలతో,జాగ్రత్తలు పాటించాలని సూచన

**పరకాల ఆర్డీఓ డాక్టర్.కె.నారాయణ**

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ నియోజకవర్గంలోని ప్రజలకు వినాయకచవితి నిమజ్జనం భక్తి శ్రద్ధలతో జరుగుకోవాలని సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈతరాని వారు చెరువులు, కాల్వల్లో దిగరాదు,దూకరాదని ఏదైనా జరిగితే వారి తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగల్చవద్దన్నారు.యువత ఉత్సాహంతో వాహనాలు ఎక్కుతూ దిగేవారిని నియంత్రించాలని కోరారు. నిమజ్జనానికి వెళ్లేదారిలో విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలని తెలిపారు.ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిమజ్జనానికి వెళ్లాలని సూచించారు.చిన్న పిల్లలు, యువకులను పెద్దలు కనిపెడుతూ ఉండాలని కోరారు.ఊరేగింపు సమయంలో వాహనాలు నడిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# కంపుకొడుతున్న జాతీయ రహదారి





- దుర్వాసనతో కొత్తరోగాలకు ఆధ్యం పోస్తున్న మురికినీరు..
- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు..
- తగిన చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలి
- బీఆర్ఎస్ నాయకుడు బీరం నాగిరెడ్డి.

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని జాతీయ రహదారుల వెంట కంపుకొడు తున్నది.రోడ్డువెంట అక్కడక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు,మురికి నీరు చేరి దుర్వాసనతో కొత్త రోగాలకు ఆధ్యం పోస్తున్నదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో పరిధిలోని మూడవ వార్డు వల్లబ్ నగర్ జాతీయ రహదారి 100 వెడెల్పు రోడ్డు ఐనప్పటికి సైడ్ కాలువలు అక్కడక్కడ కాలువలు నిర్మించక పోవడంతో ప్రస్తుతం ఉన్న కాలువల్లో మురికి నీరు నిలిచి రోడ్డుపై దుర్వాసన వెదజల్లుతున్నది వార్డు బిఆర్ఎస్ నాయకుడు బీరం నాగిరెడ్డి ఆరోపించారు.దగ్గర్లో ఉన్న గృహాలకు వెళ్లే వాటికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.చుక్కుపక్కల వారికి దోమలు, ఈగల బెడద ఎక్కువగా ఉన్నాయని,మురికి నీటి దుర్వాసనతో కొత్త కొత్త రోగాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.నర్సంపేట పట్టణంలోని జాతీయ రహదారి వెంట ఈవిధంగా ఉంటే అంతర్గత రోడ్ల పరిస్థితి ఏవిధంగా ఉంటాయో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.వెంటనే మున్సిపాలిటీ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలను కాపాడాలని నాగిరెడ్డి డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**పరకాల, నేటిధాత్రి :**
గురువారం రోజున బిఆర్ఎస్ ఎంమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద జరిగిన దాడి ప్రయత్నన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల పిలుపు మేరకు ఛలో హైదారాబాద్ కార్యక్రమానికి బయలుదేరుందుకు సిద్దమైన పరకాల పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్బండి సారంగపాణి,మాజీ కుంకుమశ్వరా దేవస్థాన చైర్మన్ గందే వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు,



కౌన్సిలర్ అడప రాము,వీరేష్ రావు,హమీద్ మరియు బిఆర్ఎస్ నాయకులను ఉదయాన్నే అరెస్టు చేసి పరకాల పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడం జరిగింది.

## వైద్యుడే కాదు గ్రామ సేవకుడు డాక్టర్ రమణ

**నెక్కొండ, నేటిధాత్రి:**
మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో కొన్ని సంవత్సరాలుగా రోహిణి హాస్పిటల్ డాక్టర్ రమణారెడ్డి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేస్తూ నెక్కొండ మండలం తోపాటు కేసముద్రం, పర్వతగిరి, చెన్నరావుపేట, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ అందరికీ ఆప్తుడుగా నిలుస్తున్న డాక్టర్ రమణారెడ్డి తన సొంత గ్రామం నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో మాదాటి శ్రీను, మాజీ సర్పంచ్ గీతా భాస్కర్ మరియు యూత్ సభ్యుల ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన వినాయకుని డాక్టర్ రమణారెడ్డి తల్లిదండ్రులైన కమలమ్మ వెంకట్ రెడ్డిల జ్ఞాపకార్థంగా రెండు బైక్ సెట్లతో పాటు పరదాలు బహూకరించారు.



ఈ సందర్భంగా డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ సొంత ఊరిని మరచిపోతే తల్లిదండ్రులను మరిచిపోయినట్లే అనిపిస్తుందని తన సొంత గ్రామం సూరిపల్లికి రెండు మైక్ సెట్లు మరియు పరదాలు బహుకరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదాటి శ్రీను, మాజీ సర్పంచ్ గీతా భాస్కర్, యూత్ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు విద్యుత్ మీటర్లు అమర్చుకోవాలి

**మల్లక్కపేట గ్రామంలో పర్యటించిన విద్యుత్ అధికారులు ఏడీఈ,ఏఈ**

**పరకాల, నేటిధాత్రి :**
మండలంలోని మల్లక్కపేట గ్రామంలో శుక్రవారం రోజున విద్యుత్ అధికారులు పర్యటించారు.గ్రామంలో విద్యుత్ మీటర్లు లేని వారికి అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ మీటర్లు పెట్టుకోవాలని విద్యుత్ ఏడిఈ దేవేందర్,ఏఇ సత్యానారాయణ తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరూ విద్యుత్ అధికారులకు సహకరించి మీటర్లను పెట్టుకోవాలని విద్యుత్ మీటర్ల లేని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని భారీ మొత్తంలో జరిమానా



విధిస్తూ కేసు నమోదు చేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమన్,పవన్ తదితరులు లు పాల్గొన్నారు.

## విడుతల వారీగా గీత కార్మికులకు రక్షణ కిట్లు

➢ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి. ➢గీత కార్మికుల ప్రమాదాల నివారణకై రక్షణ కవచాలు

**నర్సంపేట, నేటిధాత్రి :**
కళ్లు గీత కార్మికులు వృత్తిరీత్యా తాటిచెట్లు ఎక్కే క్రమంలో ఎలాంటి ప్రమాదం జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నారని వారిని నర్సంపేట డివిజన్ పరిధిలోని విడతల వారీగా అందిస్తామని ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి అన్నారు.నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం రేణుక ఎల్లమ్మ వద్ద గల తాటి వనంలో సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్ అధ్యక్షతన డివిజన్ లోని 6 మండలలాలకు చెందిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడత డివిజన్ లోని 33 మంది గీత కార్మికులకు రక్షణ కిట్లు మంజూరు చేసిందనారు. రెండో విడత మరో 50 మంది గీత కార్మికులకు కిట్లు మంజూరు చేస్తుందన్నారు.ప్రభుత్వం అందించే పథకాలను గీత కార్మికులు



సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతి గీత కార్మికుడు ట్రయినర్లు చెప్పిన సూచనలు పాటించి శిక్షణ పొందాలని నరేష్ రెడ్డి సూచించారు.గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రక్షణ కిట్లు ధరించడం ద్వారా ప్రాణాపాయం ఉండదన్నారు.సొసైటీ సభ్యులకు మాత్రమే కాకుండా ఏజెన్సీ గీత కార్మికులకు కూడా కాటమయ్య రక్షణ కవచాలు ప్రభుత్వం అందించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆబ్కారి ఎస్ఐ ఆర్. రాజయ్య, బీసీ వెల్ఫేర్ అధికారులు భాస్కర్, నరేందర్, ట్రైనర్లు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, నరేష్,ప్రవీణ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, గంధసిరి సంబరాజ్యం గౌడ్, మర్ద సురేష్ గౌడ్, కక్కెర్ల నాగయ్య గౌడ్,పొగాకు రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్,గట్టు సమ్మయ్యగౌడ్, పూజారి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటకు నర్సింగ్ కళాశాల మంజూరు హర్షనీయం

**మాజీ ఎంఎల్ పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల మంజూరు చేయడం హర్షనీయమని నర్సంపేట మాజీ ఎంఎలిని పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ కళాశాలను అనుబంధంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు,నర్సింగ్ కళాశాల తరగతులను ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించాలని కోరారు.మెడికల్



కళాశాల,నర్సింగ్ కళాశాల,నర్సింగ్ కళాశాలల పెండింగ్ పనులను పూర్తిచేసి విద్యాసంవత్సరం తరగతులను ప్రారంభించాలన్నారు.సర్సంపేటట నియోజకవర్గానికి గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో నర్సంపేట నియోకవర్గానికి మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఆస్పత్రి నూతన భవనాలు నిర్మాణ పనులు వేగంగా జరగడంతో మెడికల్ కళాశాల ఏర్పాటు సులభతరమైందని పేర్కొన్నారు. వైద్య రంగంలో నర్సంపేటను రాష్ట్ర,జాతీయ స్థాయిలో నిలపడం జరిగిందని అలాగే రూ.188 కోట్ల నిధులతో పూర్తిస్థాయి అనుమతి మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, గత పదినెలలుగా పనులు వేగవంతంగా జరగడం లేదని అర్పించారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం 100 సీట్ల అనుమతితో మెడికల్ కళాశాలను మంజూరు చేయగా నేడు 50సీట్లు కుదించడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. మెడికల్, నర్సింగ్ కళాశాల కోసం భవన నిర్మాణాలను వేగవంతం చేసి విద్యార్థులకు బందుబాటులోకి తీసుకురావాలన్నారు. మెడికల్
కళాశాల మౌళిక వసతులను,బోధన, బోధనేతర సిబ్బంది నియామకం పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

## 108 ప్రసాదాలతో గణపతికి ఘనంగా పూజలు

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోగల పదో వార్డు పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వర నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణపతికి ఇష్టమైన 108 ప్రసాదాలతోహొహొవార్డులోని మహిళలు, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మతో ఘనంగా పూజలు నిర్వహించారు.కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ 108 రకాల ప్రసాదాలతో పూజలు చేయడం సంతోషకరం అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్ళపెల్లి కళ్యాని, నాగిశెట్టి ప్రణీత,ఎదురబోయిన రమ,



మౌనిక,అదర్సండె రమదేవి,రావిళ్ళ పద్మజ,రావిళ్ళ సుమతి,దూసరి సంపూర్ణ, పసరుగొండ మానస,కటకం రాజకళ,తౌటం వెన్నెల,బొల్లా సుమ, గందె కోటేశ్వరి, బెజ్జంకి మౌనిక,రాళ్ల బండి సరోజన,కొలువుల వసంత, కొలువుల కోకిల,బత్తుల లక్ష్మిదేవి, కొలపద్మ, వార్డు ప్రజలు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**కొత్త చట్టాలు, పలు సూచనలు చేసిన హసన్ పర్తి సీ ఐ చేరాలు**

**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోనీ ఎంజెబిపీఎస్ పాఠశాలల్లో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్ ఐ లు దేవేందర్, రవి, సిద్దయ్య మరియు వారి సిబ్బంది, పిల్లలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే నష్టాలు, కొత్త చట్టాలపై అవగాహన, షీ టీమ్ ప్రాముఖ్యత, 100 నెంబర్ యొక్క ప్రాధాన్యత, సైబర్ నేరాలపై అవగాహన 1930, సోషల్ మీడియాను ఏ విధంగా ఉపయోగించుకోవాలి వాటి




వల్ల జరిగే లాభాలు– నష్టాలు, చైల్డ్ మ్యారేజెస్, సూసైడ్, సీసీ కెమెరాలు ఉపయోగం మొదలగు విషయాల గురించి అవగాహన చేయడం జరిగింది.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి లాల్ సలాం

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీ శ్రేణులకు తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు, సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీడిత ప్రజల పెన్నిధి, కార్మిక, కర్షక, విద్యార్థి యువజన, మహిళా, రైతు, కూలి సమస్యలపై స్పష్టమైనటువంటి అవగాహనతో పని చేసినటువంటి నాయకుడు కామ్రేడ్ సీతారామయ్య చూరి. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటు. ఘనంగా సిపిఎం పార్టీకి భారీ నష్టం. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలందరినీ కదిలించింది. ఆదర్శమైనటువంటి నాయకుడిని ఇప్పటివరకు చూడలేదని దేశ ప్రజలందరూ కొనియాడుతున్నారు. ప్రపంచంలోని సోషలిస్టు దేశాలన్నీ సీతారాం మేల్చూరి భౌతిక కాయాన్ని చూడడానికి ఢిల్లీ బయలుదేరాయి. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతిక్కాయని, ఆయన కోరిక ప్రకారంగా ఢిల్లీ లో ఎయిమ్స్ కు అప్పగిస్తారు. ఏ




మతాచార ప్రకారంగా ఆయన అంత్రక్రియలు జరగవు. వైద్య విద్యార్థుల అవగాహన కోసం ఆయన డెడ్ బాడీ ఉపయోగపడుతుంది. సుదీర్ఘ కాలంగా ఎంపి గా పని చేశాడు. ఉత్తమ పార్లమెంటు సభ్యునిగా పేరు తెచ్చుకున్నాడు.ఆయన నమ్మిన సిద్ధాంతం జనతా ప్రజాస్వామ్య విప్లవం రావాలని, కార్మిక వర్గ నాయకత్వన రాజ్యము రావాలని, దోపిడి రహిత సమాజం ఏర్పడాలని, సమాజం రావాలని, అట రైతా కుల రైతా సమాజం ఏర్పడాలని, బడదారి సమాజం నశించాలని, పేదల రాజ్యమే రావాలని కోరుకున్న సిద్ధాంతం. ఉమ్మడి వరంగల్ జిల్లా జక్కులొద్దిలో పేదలేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు రావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరిగినటువంటి నాయకుడు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న టువంటి పేదలందరికీ ఇంటి పట్టాలి ఇచ్చి ఇండ్లు నిర్మించాలని కోరుకున్నటువంటి నాయకుడు.ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోజులపాటు సిపిఎం పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని, కేవలం సీతారామయ్య ఏచూరి సంతాప సభలు మాత్రమే జరపాలని ఈ జిల్లా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మూడు రోజులపాటు పార్టీ కార్యక్రమాలన్నీ రద్దు చేసుకోవాలని కోరారు. గ్రామ గ్రామాన ప్రతి మండలంలో వార్డులో సీతారామయ్య ఏచూరి చిత్రపటాలకు నివాళులర్పించాల అని చెప్పి పార్టీ శ్రేణులు అందరికీ పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు అబుదారీ రమేష్, కడప శేఖర్, మేకల మహేందర్, రజిత, వనపాకల లింగయ్య, లక్ష్మయ్య, ఉదయ్, మామిడి రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుంది

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :**
మునుగోడు,దేవరకొండనియోజకవర్గాలకుసాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చందూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గాల పరిధిలో సుమారు3.41 వేల ఎకరాల ఆయ కట్టును స్థిరీకరించారు అని ఆయన అన్నారు. సింగరాజుపల్లి, గొట్టిముక్కల,చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్న గూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నది గాని గత ప్రభుత్వం డిపిఆర్ ను ఆమోదించలేదని, పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదని దీంతో ఈ ప్రాజెక్టుల విషయంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదనిఆయన అన్నారు.
2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. మునుగోడు,దేవరకొండ ప్రాజెక్టులకుపర్యావరణ అనుమతులు,అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని.పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టు తరహా మా ప్రాంతాల కూడా అన్ని అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మా ప్రాంతాలకుసాగునీరు– త్రాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందనిఆయన




తెలిపారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామనిఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చందూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం చందూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, సిపిఎంసీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, సిపిఎం నేర్మట గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి, రాసాల బుగ్గయ్య, రాములు,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ కాలాపు అంజయ్య, గాలింక నరేష్, నవీన్, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కొల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు.

కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీసులు షాక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎమర్జెన్సీని తలపించేలా కాంగ్రెస్ పాలన



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపించేలా ఉందని, ఈ దాడుల కుట్రదారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కోకాపేటలోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనికి కారణం ఎవరైనా ఉన్నారంటే రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డినే. చేసిందంతా చేసి ఇవాళ సీఎం శాంతి భద్రతల మీద రివ్యూ చేస్తారట. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడానికి కఠినంగా వ్యవహరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ ప్రెస్‌నోట్స్ ఇచ్చారు. నిన్న అరికెపూడి గాంధీకి అడిషనల్ డీసీపీని ఎస్కార్ట్‌గా పెట్టి 8 పోలీసు స్టేషన్లు దాటించి కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి చేయించారని హరీశ్‌రావు తెలిపారు.

## ఎవరి మీద దాడులు చేయాలని రివ్యూలు చేస్తారా..?

నిన్న లా అండ్ ఆర్డర్ ఏమైంది%"% నిన్న గాంధీని ఆపొచ్చు కదా..? నిన్న ఆయనను ఆపి ఉంటే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినేదా..? మరి ఎనిమిది పోలీసు స్టేషన్లు దాటించి, కౌశిక్ రెడ్డి ఇంటి లోపలికి పంపించి దాడి చేయించారు. మరి నిన్న ఎందుకు యాక్ట్ చేయలేదు. దీనికి కారణం సీఎం, డీజీపీ కాదా..? ఇప్పుడేమో సీఎం, డీజీపీ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఎవరి మీద దాడులు చేయాలని రివ్యూలు చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## రాళ్ల దాడి చేసిన వారికి రాచమర్యాదలు..

నిన్న రాళ్ల దాడి చేసిన వారికి రాచమర్యాదలు చేశారు. పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి బిర్యానీలు, సమోసాలు తినిపించి, ఆ తర్వాత ఎస్కార్ట్ ఇచ్చి ఇంటింకి పంపించారు. కౌశిక్ రెడ్డి మీద దాడి విషయంపై మేం ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. అరెస్టు చేసి 2 గంటలు హైదరాబాద్‌లో తిప్పి అర్ధరాత్రి మహబూబ్‌నగర్ జంగిల్‌లో విడిచిపెట్టారు. ఇదేనా పోలీసులు ప్రవర్తించే తీరు.. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ ఉందా..? అని నిలదీశారు హరీశ్‌రావు.

## ఆ గూండాలను అరెస్టు చేయలేదు..

వరద బాధితులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలు వెళ్తే.. ఖమ్మంలో రాళ్ల దాడి చేశారు. పది రోజులైనా దానిపై ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు.. ఆ గూండాలను అరెస్టు చేయలేదు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లగొండ వెళ్తే.. బస్సుల మీద కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారు. సిద్దిపేటలో నా క్యాంపు కార్యాలయం మీద దాడి చేశారు. ఈ ఘటనల్లో ఏ ఒక్క విషయంలో కూడా పోలీసులు యాక్ట్ చేయలేదు. అరెస్టులు చేయలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## సీఎం నోరు అదుపులో పెట్టుకోవాలి..

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రే రెచ్చగొడుతున్నారు. సీఎం నోరు అదుపులో పెట్టుకోవాలి. ఆయన మాట్లాడే భాష బజారు భాష. పేగులు తీసి మెడలు వేసుకుంటా.. లాగుల్లోకి తొండలు జొరగడుతా.. అని రెచ్చగొట్టేలా రేవంత్ రెడ్డినే మాట్లాడుతున్నారు. రేవంత్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు అనుసరిస్తున్నారు. దానం నాగేందర్, అరికెపూడి గాంధీ కూడా అలానే పని చేస్తారు. పదేండ్లు కేసీఆర్ నాయకత్వంలో వీరిద్దరూ రౌడీల్లా ప్రవర్తించలేదు. రేవంత్ భాష, విధానం వల్ల నాయకులు కూడా అలానే తయారవుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గాంధీని అరెస్టు చేసి ఉంటే ఇది జరిగేదా..?

మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తే కొట్టండి అని కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది..? మొదట నీవు రివ్యూ చేసుకో.. మంత్రులను రివ్యూ చేసుకో. ఇవాళ మమ్మల్ని హౌస్ అరెస్టు చేశారు. అదే నిన్న గాంధీని అరెస్టు చేసి ఉంటే ఇది జరిగేదా..? హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టు చేశారు. రేవంత్ వైఖరేంటో ఈ రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుంది. ఈ దాడుల కుట్రంతా రేవంత్ రెడ్డి ఎజెండా.. గాంధీ చేసిన దాడిగా పరిగణించడం లేదు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఈ రకమైన నిర్బంధాలు, అణిచివేతలు చూడలేదు. రేవంత్ పాలలో ఎమర్జెన్సీని తలపించే విధంగా ఉందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

డీజీపీకి చెప్పేది ఒక్కటే.. అది అత్యున్నతమైన పోస్టు.. పెద్ద పదవి. మీరు బాధ్యతయుతంగా వ్యవహరించాలి. రేవంత్ రెడ్డి గురించి మీకు తెలియనిది కాదు.. గతంలో ఇదే రేవంత్ రెడ్డిని హౌస్ అరెస్టు చేయడానికి వెళ్లిన పోలీసులను బండ బూతులు తిట్టిండు. చిల్లరగా మాట్లాడారు. ఇప్పుడు ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎవడ్రా మీరు అని పోలీసులను తిట్టారు. కానీ మేం పోలీసులకు సహకరిస్తున్నాం. ఇదే పోలీసులను పట్టుకుని బీహారీ పోలీసులు అని మాట్లాడారు. గుడ్డిగా రేవంత్ మాటలను ఫాలో కాకండి.. విచక్షణతో వ్యవహరించండి. చట్టాన్ని గౌరవించండి.. చట్టాన్ని అమలు చేయండి. తప్పు చేయమని రేవంత్ రెడ్డి చెబితే నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా వ్యవహరించాలని కోరుతున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. నిన్న లా అండ్ ఆర్డర్ ఏమైంది%"% నిన్న గాంధీని ఆపొచ్చు కదా..? నిన్న ఆయనను ఆపి ఉంటే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినేదా..? మరి ఎనిమిది పోలీసు స్టేషన్లు దాటించి, కౌశిక్ రెడ్డి ఇంటి లోపలికి పంపించి దాడి చేయించారు. మరి నిన్న ఎందుకు యాక్ట్ చేయలేదు. దీనికి కారణం సీఎం, డీజీపీ కాదా..? ఇప్పుడేమో సీఎం, డీజీపీ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఎవరి మీద దాడులు చేయాలని రివ్యూలు చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

నిన్న రాళ్ల దాడి చేసిన వారికి రాచమర్యాదలు చేశారు. పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి బిర్యానీలు, సమోసాలు తినిపించి, ఆ తర్వాత ఎస్కార్ట్ ఇచ్చి ఇంటింకి పంపించారు. కౌశిక్ రెడ్డి మీద దాడి విషయంపై మేం ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. అరెస్టు చేసి 2 గంటలు హైదరాబాద్‌లో తిప్పి అర్ధరాత్రి మహబూబ్‌నగర్ జంగిల్‌లో విడిచిపెట్టారు. ఇదేనా పోలీసులు ప్రవర్తించే తీరు.. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ ఉందా..? అని నిలదీశారు హరీశ్‌రావు.

రేవంత్ రెడ్డి నగ్నంగా బయటపడ్డారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా..? లేదంటే సుమోటోగా కేసు టేకాఫ్ చేకాఫ్ చేస్తామని కోర్టు చెప్పింది. దాన్నుంచి దృష్టి మరల్చడానికి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించి కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ టాక్టిక్స్ చేస్తుంటారు. ఒక సమస్య నుంచి తప్పించుకునేందుకు కొత్త సమస్యలను సృష్టిస్తారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడితే.. దాన్ని మరిపించేందుకు ఒక డ్రామా చేస్తారు. రుణమాఫీపై పోరాడితే హైడ్రా అని ఒక డ్రామా పెట్టిండు. ఖమ్మం వెళ్లి కాంగ్రెస్ ఫెయిల్యూర్‌ను ఎండగడితే రాళ్ల దాడి చేయించారు. పార్టీ ఫిరాయింపుల మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తే పీఏసీ నియామకం చేసి డైవర్షన్ చేసిండు. రైతుబంధు ఎందుకు ఇస్తావలే అని అడిగితే కాళేశ్వరం లీక్ అయిందని డ్రామాలు ఆడుతారు. ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కడుతారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు..

రాళ్లతో దాడులు చేయిస్తే భయపడుతారు అని అనుకుంటున్నావేమో.. మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు.. అరెస్టులు అంతకంటే కొత్తకాదు. 14 ఏండ్లు కొట్లాడి జైలుకు పోయినం, లాఠీ దెబ్బలు తిన్నాం.. పదవులను త్యాగం చేసి రాష్ట్రం సాధించాం. అందుకే తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తున్నాం. ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని హరీశ్‌రావు తెలిపారు.

## మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం..

పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఇటీవల 16వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి వస్తే.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం చాలా బాధ్యతయుతంగా ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిన విషయాన్ని ఆర్థిక సంఘానికి వివరించాం. నిధులు కావాలని అడిగాం. కానీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపించింది. మేం చెప్పినట్టు చెప్పలేకపోయింది. మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. అది మాకు తెలంగాణ ప్రజలతో ఉన్న పేగు బంధం. మీరు గృహ నిర్బంధాలు చేసినా మా సంకల్పాన్ని నీరుగార్చలేరు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

# సీఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు కలిసి వరదసాయంపై తమవంతుగ ఆచెక్కులను అందచేశారు హిందూపూర్ టీడీపీ ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ చిన్న కుమార్తె తండ్రి తరఫున 50 లక్షల చెక్కును అందించారు. శుక్రవారం మధ్యాహ్నం.. బాలయ్య కుమార్తె తేజస్విని.. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వరదలు వచ్చాయి. బాధితులకు అండగా 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు బాలకృష్ణ. ఈ మేరకు ఆ వరద సాయం చెక్కును.. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తేజస్విని స్వయంగా అందించారు. నాన్న తరఫున ఈ సాయం అందించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ఏపీకి కూడా 50 లక్షల సాయం ప్రకటించారు బాలయ్య. ఇదిలావుంటే ముఖ్యమంత్రి సహాయనిధికి ఎఎంఆర్ ఇండియా కంపెనీ రూ.కోటి విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కంపెనీ ఎండీ మహేష్ కుమార్ రెడ్డి చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళంగా వాక్సెన్ యూనివర్సిటీ అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన యూనివర్సిటీ వ్యవస్థాపకులు ప్రవీణ్ కె పూల చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి వెస్ట్రన్ కన్‌స్ట్రక్షన్ రూ.కోటి విరాళంగా అందించింది. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి చెక్‌ను ఆర్.సుదర్శన్ రెడ్డి, ఏ.పీ. సంజయ్ రెడ్డిలు అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 కోట్లు విరాళంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ అందించేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి చెక్‌ను అందజేసారు. మంత్రి పొంగులేని శ్రీనివాసులరెడ్డి, మరో సీనియర్ నేత జితేందర్ రెడ్డి సైతం ఈ సమావేశంలో ఉన్నారు.

# తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ది చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ఎమ్మెల్యేలకు విలువ లేదా

▶▶ తిరుమలలో లేఖలు ఎందుకు అంగీకరించరు

▶▶ బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్

**తిరుమల, నేటిధాత్రి :**
తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై భక్తులను అనుమతించాలని ఏపీ సీఎం చంద్రబాబును ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. తెలంగాణలో తితిదే నిర్వహించే కార్యక్రమాలను పెంచాలని కోరారు. ఇదే విషయాన్ని గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో తితిదే కల్యాణ మండపాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారని పాయల్ శంకర్ తెలిపారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు చొరవ చూపి తమ రాష్ట్రంలో తితిదే కార్యక్రమాలు నిర్వహించేలా నిధులు కేటాయించాలని కోరారు. ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. మరోవైపు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# మానవీయ కోణంలో తెలంగాణను ఆదుకోవాలి


**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కేంద్ర బృందం భేటీ అయింది. సచివాలయంలో మంత్రి, అధికారులు బృందంతో వరద నష్టంపై చర్చలు జరిపారు. ఇటీవల కాలంలో సంభవించిన వరదలకు తెలంగాణ రాష్ట్రం తీవ్రస్థాయిలో నష్టపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. భారీ వర్షాలకు ప్రధాన రహదారులు, కాలనీలు జలమయమయ్యాయి. అనేక ఇళ్లు నీటిలో మునిగిపోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. ఇండ్లు , పంటలు నష్టపోయి ఆర్థికంగా నష్టపోయారు. అన్నీ కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధితులకు మానవీయ కోణంలో కేంద్రం పెద్ద మొత్తంలో సాయం చేసి ఆదుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు లేకుండా తక్షణ నిధుల సాయం


**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు..జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు - తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

# ముగింపు దశకు చేరుకున్న గణేష్ ఉత్సవాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
నగరంలో గణెశిశ్ నిమజ్జనం సందర్భం గా 25వేల మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం 1.30 గంటల్లోపు నిమజ్జనం చేసేలా నిర్వాహకులతో చర్చించామని.. దానికి వాళ్లు అంగీకరించారని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని రకాల విగ్రహాలు కలిపి సుమారు లక్ష వరకు ఉండొచ్చన్నారు. 17న వేల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కానున్నాయన్నారు. తిలకించేందుకు పెద్ద ఎత్తున నగరవాసులు హుస్సేన్‌సాగర్ పరిసరాలకు వస్తారని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ వివరించారు. ఇకపోతే గణెశిష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయాక విగ్రహాలు నిమజ్జనాలు జరుగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణెశిష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... గణెశిష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గణెశిష్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణెశిష్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 17న వేల సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనం అవుతాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. గణెశిష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీసులు శుక్రవారం కీలక నిబంధనలు ప్రకటించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన ముందస్తు నియమాలను వెల్లడించారు. గణెశిష్ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను తీసుకెళ్లడానికి అవసరమైన వాహనాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని







సూచించారు. నిమజ్జనం రోజున సౌత్ జోన్ పరిధుల నుంచి విగ్రహాలను తీసుకెళ్లేవారు ముందుగానే బయలుదేరాలని, వాహనానికి ఏసీపీ కేటాయించిన నంబర్‌ను ప్రదర్శించాలని తెలిపారు. ఇకపోతే ఒక గణెశిష్ విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి ఉంటుంది. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను అమర్చకూడదు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు. రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకులను ఉపయోగించకూడదు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తుమందులు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు. రోడ్డుపై వాహనం వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌ను ప్రభావితం చేయకూడదు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకూడదు విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం ఇతర వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా మార్గంలో ఆపకూడదు. అప్పటి పరిస్థితులను బట్టి పోలీసు అధికారులు ఇచ్చే ఆదేశాల మేరకు వాహనాల కదలికలు ఆధారపడి ఉంటాయి. ఊరేగింపులో ఎవరూ కర్రలు/కత్తులు, కాల్చులు ఆయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు. జెండాలు లేదా అలంకారాల కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల కంటే ఎక్కువ పొడవు ఉండకూడదు. వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్‌లను బాటసారులపై వేయకూడదు. ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు/రెచ్చగొట్టే ప్రసంగాలు/నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించకూడదు. జనాలలో ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే ఇతర రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదు. ఊరేగింపు సమయంలో బాణాసంచా ఉపయోగించకూడదు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# స్కూళ్లకు వరుస సెలవులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది.

ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదే రోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి.

# ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గురించి తప్పుగా మాట్లాడితే ఉపేక్షించేది లేదు




**భద్రాచలం, నేటిదాత్రి:**
మండల నాయకులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ చేతుల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయిన కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు భద్రాచలం నియోజకవర్గం వచ్చి మా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, నియోజకవర్గ ప్రజలకు, క్షమాపణ చెప్పాలి నీ పార్టీలో ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిపించలేని నువ్వు కనీసం నీ నియోజకవర్గంలో కూడా గెలవని నువ్వు నామమాత్రాన బిఆర్ఎస్ టికెట్ అయినా సొంత ఇమేజ్ తో భద్రాచలం నియోజకవర్గం ప్రజల అండదండలతో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం భద్రాచలం మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో గొడవ పడి జిల్లాలో చిత్తుచిత్తుగా ఓడిపోయి జిల్లాలో ఒక ఎమ్మెల్యే అని కూడా గెలిపించుకోలేకపోయారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆయన సొంత ఇమేజ్ మరియు కార్యకర్తల కృషి, అభిమానంతో గెలిచి భద్రాచలం పట్టణ అభివృద్ధి కోరకు , ప్రజల కోరిక మేరకు నేను పార్టీ మారడం జరిగింది తప్ప నా స్వార్థ ప్రయోజన%శీ% కొరకు కాదని ముందు నువ్వు గ్రహించాలి. మండల నాయకులు అరికెల తిరుపతిరావు మాట్లాడుతూ. అసలు నువ్వు నీకు గురిగింజ సామెత గుర్తుంటే మా ఎమ్మెల్యే గురించి మాట్లాడవు. ఎందుకంటే అసలు నువ్వు బిఆర్ఎస్ పార్టీలో అనుభవించిన పదవులు నీకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలు ఇచ్చిన భిక్ష అది నువ్వు మర్చిపోయి ఈరోజు భద్రాచలం ఎమ్మెల్యే గురించి మాట్లాడే నైతిక హక్కు ముందు నీకు లేదు. ఇకపోతే భద్రాచలానికి ఏం తీసుకొచ్చారు అని అంటున్నావు కదా... బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినప్పుడు మీరు మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసారా..? అలాంటప్పుడు భద్రాచలం ఎమ్మెల్యే గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు. ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వంలో కీలక పదవి విప్పు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉండి మీరు చేసిన అభివృద్ధిలో జిల్లాలో ఉన్న నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గానికైనా మీరు అభివృద్ధి పనులు తీసుకొచ్చినారా. ఒక నియోజకవర్గానికి తప్ప ఏ నియోజకవర్గాన్ని కూడా నీవు అభివృద్ధి చేయలేదు అట్లానే జిల్లా ప్రెసిడెంట్ అయి ఉండి ఎన్నికలు వస్తే ఒక్క నియోజకవర్గాన్ని కూడా గెలిపించలేక నీవు కూడా జిల్లా ప్రెసిడెంట్గా ఉండి ప్రభుత్వ విప్పుగా ఉండి కాంగ్రెస్ పార్టీ చేతులో చిత్తుచిత్తుగా ఓడిపోయినావు. అది నీకు సిగ్గు లేదా దాని మర్చిపోయి మరల తగుదునమ్మా అని ఇప్పుడు భద్రాచలం సీటు కావాలి ఒకవేళ నీ పార్టీ నుండి నీవు టికెట్ తెప్పించుకున్న భద్రాచలం ప్రజలు నిన్ను చిత్తుచిత్తుగా ఓడగొడతారు. ఇదే డాక్టర్ వెంకట్రావు ని కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిపించుకుంటారు. దానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నువ్వు తెలుసుకో ఏదో బోధించడం నక్క లాగా సరే ఎదురుచూస్తున్నవేమో తెల్లం వెంకట్రావు ని తప్పిస్తే మళ్లి ఎన్నికలు వస్తే ఇక్కడ నిలబడదామని ఆశపడుతున్నాయో కానీ ఆశలు భద్రాచల ప్రజలు స్వీకరించరు. ఎందుకంటే భద్రాచలంలో స్థానికుడైన డాక్టర్ తెల్లం వెంకట్రావు రావు ని ఆనాడు పార్టీ గెలిపించలేదు. ప్రజలు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని ఎమ్మెల్యే గా ఇక్కడ ప్రజలకు ఉపయోగపడతాడు. ప్రజల పక్షాన నిలబడతాడు. మా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తాడని డాక్టర్ తెల్లం వెంకట్రావు ని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. భద్రాచలంలో అడుగు కూడా పెట్టలేవు రేగా కాంతారావు ఖబడ్దార్. భద్రాచలం కు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఏమీ నిధులు తెచ్చాడని అడుగుతున్నారు కదా తెలుసుకో చెబుతాం బిఆర్ఎస్ పార్టీలో ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క పైసా ఇవ్వని మాట వాస్తవ కాదా? ఎన్నికలు వారం రోజులు నోటిఫికేషన్ వస్తుందన్న సందర్భంగా కరకట్ట కోసం భద్రాచలం అభివృద్ధి కోసం ఆనాడు నాలుగున్నర కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగినది. అట్టి పనులు నిలిపివేస్తే ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు తర్వాత నాలుగు కోట్లు రూపాయల నిధులు మరియు కరకట్టకు సంబంధించిన 39 కోట్ల రూపాయల నిధులు ఈనాడున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కృషితో దగ్గర ఉండి ప్రత్యేక నిధులు తెప్పించి ఆ కరకట్ట పనులు ప్రారంభించారు. అందుకు ఫలితంగా భద్రాచలంలో ఈ సంవత్సరం గోదావరి రెండుసార్లు వచ్చినా చుక్క నీరు కూడా భద్రాచలంలోనికి రాలేదు. అట్లానే ఈ మధ్యకాలంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అన్ని మండలాలలో డ్రైన్లు, సిసి రోడ్లు, అట్లానే భద్రాచల పట్టణానికి పదిహేను లక్షల రూపాయలతో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు రాజుపేట కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైనేజీ లను మంజూరు చేయించడం జరిగినది. ఈ మధ్యకాలంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి 60 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇన్ని కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్న మా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మీద లేనిపోని అపోలు సృష్టించి ఎన్నికలు వస్తే ఓడిపోయిన మీరు వచ్చి ఇక్కడ నిలబడి ఏదో సాధిద్దాం అని ఉద్దేశంతో మాట్లాడుతున్న విషయాలు ఈ నియోజకవర్గ ప్రజలు గమనిస్తారని నువ్వు తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, నర్రా రాము, మామిడి పుల్లారావు చుక్క సుధాకర్ , గాడి విజయ్ , నాగేంద్ర, రాజశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.రత్నం రమాకాంత్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భద్రాచలం

# సీతారాం ఏచూరి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం

▶▶ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు కల్లేపల్లి విక్రమ్

ఏచూరి చిత్రపటానికి నివాళులు



**లక్షెట్టిపేట్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు కల్లేపల్లి విక్రమ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏచూరి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఏచూరి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదన్నారు. భూమి, భుక్తి, పీడిత జన విముక్తి కోసం పోరాడిన మహానీయుడన్నారు. యుపీఏ హయాంలో కామన్ మినిమం ప్రోగ్రాం ద్వారా ఎంతో మందికి ఉపయోగ పడుతున్న ఈజీఎస్ లాంటి పథకాలను ప్రభుత్వాలకు సూచించారన్నారు. పేదల పక్షాన పార్లమెంట్ లో శాస్త్రీయ బద్దంగా పోరాడన్నారు. పేదల పక్షాన మాట్లాడే గొంతు మూగబోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనాల నవీన్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, యూత్ నాయకులు దర్శనాల రమేష్, ఊరేడి రాజ్ కుమార్, దర్శనాల చంద్రయ్య, మడిపెల్లి వెంకటేష్ పాల్గొన్నారు

# ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలి




**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**
ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని మెదక్ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి చెప్పారు. శుక్రవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సబ్జెక్టుపై విద్యార్థి పూర్తి అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ప్రశాంత వాతావరణంలో కళాశాల ఉండడం ఎంతో అభినందనీయమని ఆమె చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతా స్థాయికి రావాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఇంటర్మీడియట్ స్థాయి అని తెలిపారు ప్రతి విద్యార్థి అంకితభావంతో చదువుకోవాలని సూచించారు. అనంతరం విశిష్ట అతిథిగా పాల్గొన్న రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు నేటి సమాజంలో ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి జీవితానికి స్వస్తి పలికి ఉన్నత లక్ష్యంతో ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు ఎలిమెంట్ ధరించకుండా లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు ఇట్టి విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు కళాశాలలో అనుభవం గల అధ్యాపకులు పనిచేస్తున్నారని గుర్తు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఏడాది కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. పట్టణానికి చెందిన నాగభూషణం చారి దంపతులు, విద్యార్థులకు అన్న ప్రసాదం అందజేశారు వారిని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హిమ జ్యోతి చేగుంట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కృష్ణారెడ్డి, అన్న ప్రసాద దాతలు నాగభూషణం చారి, వేణు రుచిత కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

## కలెక్టరేట్ లో జీపీ స్పెషల్ ఆఫీసర్లతో జరిగిన సమీక్షా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జిల్లాలోని వివిధ శాఖల అధికారులు అంతా కలిసి సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, విధుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడివోసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జడ్పీ సీఈవో, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మీ, జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లతో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీపి ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో పనిచేస్తేనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతీ రోజూ గ్రామంలో పర్యటిస్తూ ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని కోరారు. కొన్ని గ్రామాలల్లో పంచాయతీ కార్యదర్శుల పనితీరు సరిగా లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలల్లో విధులు నిర్వర్తించే సెక్రటరీలే తనకి బలం, బలగం అని, వారు(సెక్రటరీలు) బాగా పనిచేస్తేనే మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను ఎలాంటి పైరవీలకు తావులేకుండా అధికారులు సంక్షేమ పథకాలను అందించేలా చూడాలని సూచించారు

# జిల్లా వ్యాప్తంగా సబ్ జూనియర్ ఖో ఖోపోటీలో ఎంపికైన చింత శరణ్య




**నేటిధాత్రి, కథలాపూర్**
కథలాపూర్ మండలంలోని అంబరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని చింత శరణ్య. ఎనిమిదవ తరగతి చదువుతుంది తండ్రి.రాజేష్ ప్రోత్సహంతో అన్ని రంగాలలో ఉండాలని కూతురును తల్లిదండ్రులు ప్రోత్సహం ఉన్నప్పుడు మరింతగా అన్ని రకాలుగా ముందుకు సాగుతారు అని అన్నారు అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు మాట్లాడుతూ. పిల్లలు చదువుతోపాటు ఆటలలో ఉల్లాసంగా ఉత్సాహంగా శారీరకంగా ఉన్నట్లు అయితే ప్రతి ఒక్క పిల్లలు వారి విజయాలను అందుకుంటారు శరణ్య అనే అమ్మాయి రాష్ట్ర స్థాయి పోటీల కోసం సబ్ జూనియర్ ఖో ఖో టీమ్ నుండి రాష్ట్ర స్థాయి కి ఎంపికైన సందర్భంగా పాఠశాల సిబ్బంది తరపున వారికీ ప్రతేక అభినందనలు తెలియజేసారు. ఫీజికల్ డైరెక్టర్ జి. రాజేష్ మాట్లాడుతూ. అమ్మాయిలు గాని మరియు అబ్బాయిలు గాని సమానంగా ఆటలు అనేవి ఉంటాయి శారీరకంగా ఉండి గ్రౌండ్లో రోజు వ్యాయామాలు చేస్తూ ఆటలలో పాల్గొని చురుగ్గా ఉన్నట్లయితే ప్రతి ఒక్కరకి విజయాలు అనేవి తప్పవు అని అన్నారు ఫిజికల్ గా ఉన్నవారు ప్రతి ఒక్కరు కూడా చదువులో ఉంటారు ఆటల్లో ఉంటారు అని అన్నారు అదేవిదంగా చింత శరణ్య కు ప్రతేక ధన్యవాదములు తెలిపారు

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా సెక్రటరీ మారపల్లి మల్లేష్ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శీలపాక నరేష్ పాల్గొని పేషెంట్లకు బంధువులకు వారి చేతుల మీదుగా అన్నం వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల నుండి అనేక అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే వారికి సుమారు 250 నుండి 300 మందికి ప్రతిరోజు నిత్య అన్నదానం చేస్తున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ని అభినందిస్తున్నాను అలాగే జిల్లా కేంద్రంలోని నిరుపేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతు నిరుపేదలకు అండగా ఉంటూ నిరంతరం వారికి తోడుగా నిలబడుతున్నారు కావున వెంటనే ప్రభుత్వం ఈ జయశంకర్ ఫౌండేషన్ సంస్థను గుర్తించి ఈ యొక్క సంస్థకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు ఆకునూరి జగన్ జిల్లా నాయకులు బొచ్చు ప్రకాష్,తాటికొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి నిరసనగా రేవంత్ రెడ్డి

♦ అరికేపూడి గాంధీ దిష్టిబొమ్మ దహనం



**వీణవంక ,(కరీంనగర్ జిల్లా), నేటి ధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలోని చల్లూరు గ్రామంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి మీద జరిగిన దాడికి నిరసనగా చల్లూరు గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, అరికేపూడి గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమం లో చల్లూరు గ్రామ మాజీ ఎంపిటిసి ఎలవేని మల్లయ్య ,రామిడి సంపత్ రెడ్డి, జక్కు నారాయణ,దండి తిరుపతి ,నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఆవునూరి జీవన్, ఎలకపల్లి నగేష్ బైరెడ్డి సుభాస్కర్ రెడ్డి, పసియుద్దీన్ ఈదునూరి అనిల్, బొంగోని అనిల్ కుమార్,చేన్నవేని నాగరాజు, అజాం, అరుణ్, రాహుల్,అభిలాష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రీన్ పార్క్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజా వైద్యశాల రోడ్డు గ్రీన్ పార్క్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని పూజలు నిర్వహిస్తున్నారు . శుక్రవారం నాడు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 29వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ రెడ్డి వై వెంకటేష్ వై వెంకటేష్ గోకారం రాజు ఆలుగడ్డ శ్రీనివాసులు కొత్త శ్రీనివాసులు బియ్యం భాస్కర్ ఈ పూరి ప్రభాకర్ ఆవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు శరత్ చంద్ర వెంకటేష్ శెట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# వైద్యుల నిర్లక్ష్యం..ఏడేళ్ల పాప మృతి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నే ఉమారాణి-రాజు దంపతుల కుమార్తె జన్నే సాయి శ్రీ అనే ఏడేళ్ల పాపకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో..తల్లిదండ్రులు హన్మకొండలోని డాల్ఫిన్ పిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాగా ఆసుపత్రిలోని వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గురువారం పాప మృతి చెందింది. దీంతో బంధువులంతా డాల్ఫిన్ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. కాగా స్థానిక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాప మృతికి కారణమైన వైద్యులను కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు హన్మకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అలాగే ఆస్పత్రి లైసెన్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాప మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు.

# సభ్యుల ప్రమేయం లేకుండా పాలకవర్గ నిర్ణయం

▶▶ సభ్యులకు తెలియకుండా రెండు సంవత్సరాలకు లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్లు

▶▶ గుట్టు చాటుగా చేప పిల్లలను పోశారు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం సంఘం సంఘ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోకుండా కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి బాడీ సమావేశం నిర్వహించారు అందులో కాంట్రాక్టు విధానం ద్వారా చేపలు రొయ్యలు పోసేటట్టు చేశారు చేపలకు రూ 54 రొయ్యలకు రూ 160 కేజీ చొప్పున ధర నిర్ణయించి చెరువును దళారి వాళ్లకు చేస్తూ మా జీవనోపాధిని భంగం కలిగించాలని చూస్తున్నారు దీనికి గణపురం గ్రామ సభ్యులందరూ కలిసి వ్యతిరేకించాము మాకు తెలియకుండా కొందరి సభ్యుల తోటి రాత్రికి రాత్రి దొంగ సంతకాలు చేయించుకుని రెండు సంవత్సరాలు అగ్రిమెంట్ రాసుకున్నారు చెరువులో చేపలను పట్టడం బంద్ అని చెప్పి చెరువులో ఉన్న మా యొక్క వలలు 60 వేల రూపాయల విలువ గల వలలను తీసుకొని పోయారు ఈ చెరువు పైన బ్రతికే చుట్టుపక్కల గ్రామాలు గణపురం బుద్దారం తిమ్మాపూర్ బురకాయల గూడెం గాంధీనగర్ మైలారం దుబ్బుల్లపల్లి ఉన్నాయి పోయిన రెండు సంవత్సరాలు రకం డబ్బులు వసూలు చేశారు సభ్యులందరం కట్టినారు కానీ ఆ డబ్బులు మత్స్యశాఖ ఆఫీసులో చెల్లించకుండా వారి సంత ఖర్చులకు ఉపయోగిం చుకున్నారు దాని కారణంగా మాకు ఇప్పుడు ప్రభుత్వ ఉచిత చేప పిల్లలు రొయ్యల ను రాకుండా చేస్తున్నారు ఇప్పుడు ఉన్న కరువు పరిస్థితిలో చెరువులు బంద్ పెట్టేస్తున్నారు కార్యవర్గ సభ్యులు కడుపు కొడుతున్నారు ఈ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి చెరువులో దిగి చేపలు పట్టుకునే విధంగా చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ను కలవగా కార్యవర్గ సభ్యులకు నోటీసులు పంపించిన అయినా చెరువులో కాంట్రాక్టర్లతో కలిసి చేప పిల్లలను పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాకేష్ శ్రీనివాస్ శివ శంకర్ లక్షలు సదయ్య రమేష్ మొగిలి భాస్కర్ లింగయ్య సమ్మయ్య రవీందర్ పాల్గొన్నారు

# ఆర్కేపిలో కుంకుమ పూజలు, అన్నప్రసాద మహోత్సవాలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గణేష్ మండలి, అల్లూరి సీతారామరాజు నగర్ గణపతి మండలి వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన పూజా మహోత్సవాలు నిర్వహించారు. భగత్ సింగ్ నగర్ ఫ్రెండ్స్ గణేష్ మండలి,ప్రగతి కాలని గణపతి మండలి, గద్దెరాగడి గణపతి మండలి వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమాలు సైతం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథులకు పూజలు చేశారు. అనంతరం గణనాథులకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... నవరాత్రి ఉత్సవాలు కాలనీవాసుల సహకారాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గణనాథుని ఆశీర్వాదాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహా అన్న ప్రసాదాల కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం!

## ▶▶ భద్రకాళి దేవాలయం ఈవో శేషు భారతి






**వరంగల్ తూర్పు, నేటిధాత్రి:**
భద్రకాళి దేవాలయంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడమైనది. ఉచిత పార్కింగ్, ఉచిత చెప్పుల స్టాండ్, ఉచిత మంచి నీరు సౌకర్యం (జల ప్రసాదం) రెండు చోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. కొబ్బరి నీరును అమ్మడానికి వీలులేదు అని, టెండర్ దారుడిని పిలిచి చెప్పడం జరిగింది. గతంలో నోటీస్ కూడా ఇవ్వడం జరిగింది. కొబ్బరి కాయ కొట్టిన నీటిని అమ్మితే చర్యలు తీసుకుంటానని తెలపడం జరిగింది ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా ఈవో కి పిర్యాదు చేయండి. బుట్టలో పూలు పెట్టి అధిక రేట్లకు అమ్ముతున్న విషయం దృష్టికి రాగా, టెండర్ ధర ప్రకారం, భక్తులకు అందుబాటులో ఉన్న రేటు ప్రకారం అమ్మాలి అని, సంబంధిత టెండర్ దారునికి చెప్పడం జరిగింది. అక్కడ కూడా బోర్డ్ కూడా ఏర్పాటు చేశాం. భక్తులు తెచ్చిన చీరలను అమ్మవారికి మొక్కిన వెంటనే వారు రిటర్న్ అడిగితే చేస్తామని, లేని యెడల వేలం వేయడం జరుగుతుంది. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తున్నాము. కొందరు కావాలని కక్ష కట్టి నాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా కార్యనిర్వహణదికారిని కార్యాలయంలో కలువొచ్చు.

# ఓదెల లో జాతీయ బీసీ సంగం అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండల కేంద్రంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మరియు యంపి ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు బీసీ మండల అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్ మరియు పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు గోవిందుల ఎల్లస్వామి ల ఆధ్వర్యంలో ఓదెల మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీసీ ముద్దు బిడ్డ బీసీ ల వెనుకబాటు గురించి తన జీవిత కాలం పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి ఎన్నో మార్పులు తీసుకువచ్చిన ఘనత కృష్ణయ్య కే దక్కుతుంది. అలాగే పెద విద్యార్థుల పెద్దన్న గా వారి ఫీజు రియాంబర్స్ మెంట్, తెలంగాణ లో వెంటనే కులగనన చేసి లోకల్ బాడీ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. పాలకులు బీసీ లను బిచ్చగాళ్ళను చేశారని కొనియాడారు. మంత్రి వర్గ విస్తరణ లో బీసీ కుడా ప్రాధాన్యత కల్పించాలి ఎన్నో కార్యక్రమాలు చేస్తు బీసీ ల వెనుక బాటు కై పోరాటం కృష్ణయ్య కే దక్కుతుంది అని మండల బీసీ నాయకులు కొనియాడారు.. ఈ కార్యక్రమం లో బుద్దే కుమారస్వామి, పోలోజు రమేష్, బిరం రవి, పిట్టల శివ, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో పోషణ అభినయ్ కార్యక్రమం

**కాటారం, నేటిదాత్రి:**
అంగన్వాడీల కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని గుండ్రాత్ పల్లి అంగన్వాడి టీచర్లు వేమునూరి వెంకటలక్ష్మి, రాజలక్ష్మి అన్నారు. శుక్రవారం సిడిపిఓ రాధిక , సూపర్వైజర్ వీణ ఆదేశాల మేరకు గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, మూడు నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శోభన్, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, విఓ లు విజయ, సంధ్య, ఆశ కార్యకర్త విజయ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ పై అవగాహన సదస్సు

**వీణవంక,( కరీంనగర్): నేటిధాత్రి:**
వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆత్మహత్యల నివారణ పై విద్యార్థులకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కే రాజి రెడ్డి అధ్యక్షతన అవగాహన కల్పించారు. వీణవంక డాక్టర్ వరుణ మెడికల్ ఆఫీసర్,మానసిక నిపుణులు రమణాకర్ రెడ్డి జిల్లా మానసిక ఆరోగ్య విభాగం అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్ వరుణ మాట్లాడుతూ... మానసికంగా దృఢంగా ఉండాలని సమస్యలను అధిగమించుటకు తల్లిదండ్రులను గాని అధ్యాపకులకు గాని డాక్టర్ గాని తెలియపరచాలని ఆత్మహత్య అనేది శనికి ఆవేశంతో తీసుకునే నిర్ణయం అని కుటుంబానికి హాని కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని జీవితం అనేది దేవుడిచ్చిన వరమని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు ఆశలు నెరవేర్చే విధంగా చదువుపై శ్రద్ధ చూపి ముందుకు సాగాలని కోరారు. మానసిక నిపుణుడు రమణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మహత్య అనేది మానసిక ఒత్తిడి నుండి ఉద్భవించునని మానసిక ఒత్తిడి నివారణకు కొన్ని శారీరక వ్యాయామాలు చేస్తే ఒత్తిడి దూరం చేసుకోవచ్చని మరియు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో లైబ్రరీ రామ్మోహన్ అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అన్ని దానాల కన్న అన్నదానం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ నేటిధాత్రి:**
అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ మునిసిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై అన్నదానం ప్రారంభించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డీసీ ఆంజనేయులు, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రమంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

## ▶▶ 18 న కలెక్టర్ లో ధర్నా,23 న చలో హైదరాబా



**నర్సంపేట, నేటిధాత్రి:**
భవన నిర్మాణ కార్మికులకు కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వరాదని బిఆర్టియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్ అన్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ అన్ని కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు ఏర్పడిన నాటినుండి వేల మందికి 8 రకాల సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు అందించిందని,నేడు ఆ బోర్డు సంక్షేమ పథకాలను బోర్డు ద్వారా కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పాలని చూడడం దారుణం అన్నారు.బోర్డులో వేలకోట్ల రూపాయలు జమ అవుతున్న కార్మికులకు ఆ డబ్బులను ఖర్చు చేయకుండా వెల్ఫేర్ బోర్డు కార్మిక శాఖ రాష్ట్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సంక్షేమ పథకాలను పెంచకుండా కార్మికులకు పూర్తిస్థాయి బీమాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉన్న సంక్షేమ పథకాలను నీరుగారిచే విధంగా బోర్డు అధికారులు ఈ ప్రభుత్వం చూస్తున్నారని ఆరోపించారు. బోర్డులో ఉన్న డబ్బులు కార్మికుల కోసం కాకుండా ఆఫీసు ఆర్భాటాల కోసం ఖర్చు చేస్తున్నారని అందులో భాగంగానే 100 కోట్ల రూపాయలు ఆఫీసు నిర్వహణ కోసం వెల్ఫేర్ బోర్డు నుండి తీయటం సరైంది కాదన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఇస్తున్న సంక్షేమ పథకాల నుండి నాలుగు సంక్షేమ పథకాలను కంపెనీలకు అప్పచెప్పడం మూలంగా కార్మికులు నష్టపోతారని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు అనేక సాకులు చూపి కార్మికులకు భీమలు సంక్షేమ పథకాలు అందించకుండా నీరుగార్చే ప్రమాదం ఉందని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వమే తగు చర్యలు తీసుకొని ఆగస్టు 21న విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దుచేసి బోర్డు ద్వారానే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. బోర్డులో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కార్మికుల పెండింగ్ ఉన్న సంక్షేమ పథకాలను విడుదల చేసి కార్మిక సంక్షేమానికి తోటపాటను అందించాలని కోరారు.వెల్ఫేర్ బోర్డులో గిగ్గ కార్మికులను చేర్చరాదని, గిగ్గ కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సంబంధం ఉండదని అలాంటప్పుడు గిగ్గ కార్మికులను వెల్ఫేర్ బోర్డులో ఎలా చెరుస్తారని అడిగారు. భవన నిర్మాణ కార్మికులు నిర్మాణాలు చేస్తున్న సమయంలో వచ్చే సెస్ వెల్ఫేర్ బోర్డులో జమవుతుందని ఆ డబ్బులు తిరిగి కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారని అలాంటప్పుడు గిగ్గ కార్మికులు ద్వారా వెల్ఫేర్ బోర్డుకు ఎలాంటి సెస్ లు రావని, అలాంటప్పుడు బోర్డులో వారిని కలపడం సరికాదన్నారు.వెల్ఫేర్ బోర్డు ప్రకటించిన టెండర్ ను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు. ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను అదేవిధంగా ఈనెల 23న చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనకు రాష్ట్రంలో ఉన్న భవనిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు కందికొండ రాజు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు కుమార్,బిఆర్టియు నాయకులు నేరెళ్ల బిక్షం, రాజు, రాజశేఖర్, కుమార్, రాజేందర్, గరికపాటి రామ్మోహన్, విరసారపు రాజకుమార్, అనిల్ కుమార్, సంపత్,రవి,గడ్డం,సత్యం,రాజు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హౌస్ అరెస్ట్

**ఉప్పల్ నేటిధాత్రి:**
ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించిన పోలీసులు. ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు.. మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం.. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం. ఇదేనా ప్రజాస్వామ్యం



# ప్రమాదకరంగా మారిన ఎంగల్ చెరువు మత్తడి రోడ్డు

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని వెంగల్ చెరువు మత్తడి రోడ్డు ప్రయాణికులకు , శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. గతవారం క్రితం కురిసిన భారీ అకాల వర్షాలకు మత్తడి పొంగడంతో మత్తడి దారి తీవ్ర ఇబ్బందిగా మారింది దీనిపై గ్రామస్తులు ప్రయాణికులు భక్తులు మాట్లాడుతూ మల్యాల నుండి చందుర్తి వెళ్ళుదామంటే తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. గ్రామ స్పెషల్ అధికారి చర్య తీసుకొని రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు మరో మూడు రోజుల్లో వినాయక నిమర్జనం ఉండడంతో ఈ చెరువులనే నిమర్జనం చేస్తారు కాబట్టి ఆలోపు ఈ రోడ్డును మరమత్తులు చేయాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు టు వీలర్ బైక్ వెళ్లడానికే ఈ రోడ్డు వెళ్లరాకుండా ఉన్నది దీనిపై అధికారులు చర్య తీసుకుని రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.



# మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకోండి



**మొగులపల్లి, నేటిధాత్రి:**
మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకొని..మహిళలు ఆర్థికంగా ఎదగాలని డిపిఎం రవి మహిళా శక్తి లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. గురువారం సెర్ప్ - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ..వెలుగు మండల సమాఖ్య మొగుళ్ళపల్లి ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకాలు (పాడి గేదెలు, ఆవులు, పెరటి కోళ్ల పెంపకం లబ్ధిధారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బండారి మంజుల అధ్యక్షతన మహిళా శక్తి లబ్ధిధారులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి డిపిఎం రవి మహిళా శక్తి లబ్ధిధారులను ఉద్దేశించి మాట్లాడారు. పీ.ఎం.ఇ.జీ.పీ పథకం కింద 35 శాతం సబ్సిడీతో బ్యాంకు ద్వారా మహిళా శక్తి లబ్ధిదారులకు లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ రాకేష్ మాట్లాడారు. పాడి గేదేలు,ఆవుల రకాలు, ఫీడింగ్ ఎలా చేయాలి, ఎన్ని లీటర్ల పాల దిగుబడి చేయొచ్చు, ఏ ఏ వ్యాధులు వస్తాయి. ఎలా వైద్యం చేయాలనే విషయాలపై లబ్ధిధారులకు అవగాహనణ కల్పించారు. పెరటి కోళ్లు, నాటు కోళ్ల పెంపకంలో 4, 5 నుంచి 6 వారాల వరకు లాభాలు పొందవచ్చన్నారు. ఈ సదస్సులో ఎంపీడీవో హుస్సేన్, డిపిఎం నారాయణ, ఏపీఎం అంబాల రవివర్మ, ఏపీఓ హలీమ్, ఆకినపల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్, సీసీలు బాపురావు, శ్రీనివాస్, ప్రవీణ్, విఓఏలు, మహిళా శక్తి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు బి ఆర్ఎస్ నాయకులు

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు హైదరాబాద్ లో కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి నిరసనగా గాంధేయ మార్గంలో శాంతియుతంగా దీక్ష చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు గారిని బి ఆర్ ఎస్ పార్టీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేసిన తరుణంలో హైదరాబాద్ (సైబరాబాద్) వెళ్తున్నరన్న సమాచారంతో బిఆర్ఎస్ నాయకులను గణపురం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి పోలుసాని లక్ష్మీనరసింహారావు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి దాసరి రవి తదితరులు ఉన్నారు



# బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందస్తు అరెస్టులు

**నర్సంపేట/గీసుకొండ, నేటిధాత్రి:**
ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా భారత రాష్ట్ర సమితి పార్టీ చలో హైదరాబాద్ పిలుపు నివ్వడంతో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులను నర్సంపేట డివిజన్ పరిధిలోని దుగ్గొండి,నల్లబెల్లి,నర్సంపేట, నెక్కొండ,చెన్నారావుపేట,ఖానపురం,మండలాల్లో పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పలువురు నాయకులు ప్రకటించారు.అరెస్టు చేసిన బిఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీతో పాటు ఆయన అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలని అన్నారు.పాడికౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ ఎపిసోడ్ అలాగే సీపీ కార్యాలయం ఎదుట హరీష్ రావు నిరసన నేపథ్యంలో ఎక్కడికక్కడ ముఖ్య నేతల అరెస్టుల పర్వం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నదని ఆరోపించారు.అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో బిఆర్ఎస్ కు అణిచివేయ్యలేరని ఖానపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్ రావు
హెచ్చరించారు.



### నిర్బంధాలతో బీఆర్ఎస్ కార్యకర్తల్ని అణచలేరు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిమీద అరికపూడి గాంధీ చేసిన దాడికి నిరసనగా మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు పిలుపు మేరకు చలో హైదరాబాద్ చేపట్టిన నేపద్యంలో ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం గీసుగొండ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్, కోట ప్రమోద్, ప్రసన్నకుమార్, అజయ్, బాలు లను గీసుగొండ పోలీసులు ఉదయం అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గొంతు నొక్కడం ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న మాకు ఇవేమీ కొత్త కాదని రాబోయే ముందు రోజుల్లో ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్ధిష్ట ఆహార పదార్థాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్థాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్థాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్థాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్థ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్థాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవుట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు
బరువు నియంత్రణ
బీపీ నియంత్రణ
అదుపులో మధుమేహం
కొలెస్ట్రాల్ బ్యాలెన్స్
రక్త సరఫరా మెరుగుదల
వాపు ప్రక్రియకు చెక్
ఒత్తిడి మటుమాయం
నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.




ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?


ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)




మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.



# యాక్షన్ ప్యాక్‌డ్‌గా 'వెనోమ్

హాలీవుడ్ నుంచి సూపర్ హీరో సినిమాలు వస్తున్నాయంటే ఆ క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే తాజాగా మరో సూపర్ హీరో మూవీ రాబోతుంది. సోనీ పిక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మార్వెల్ వారు సంయుక్తంగా రూపొందించిన చిత్రం వెనోమ్. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నుంచి రెండు సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇక తాజాగా ఇందులో నుంచి మూడవ భాగం వెనోమ్ ది లాస్ట్ డాన్స్ రాబోతుంది. ప్రముఖ హాలీవుడ్ నటుడు టామ్ హార్డీ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు కెల్లీ మార్సెల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఫుల్ యాక్షన్ ప్యాకడ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఇక ఇండియాలో ఈ చిత్రాన్ని ఇంగ్లీష్ తో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేస్తున్నారు.



## దసరాకు విశ్వంభర టీజర్

అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న'విశ్వంభర' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. 'బింబిసార' ఫేమ్ వశిష్ట సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఓ దైవిక కార్యం నెరవేర్చడానికి భువిపై అడుగుపెట్టిన కారణజన్ముడికి, విశ్వంభర అనే లోకానికి మధ్య ఉండే సంబంధం, కార్యసాధనలో తను చేసే ప్రయాణం నేపథ్యంలో ఆద్యంతం సాహసం, సంభ్రమం కలబోతగా దర్శకుడు వశిష్ట ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రేక్షకులను ఓ సరికొత్త ప్రపంచంలో విహరింపజేసే చిత్రమిదని, విజువల్ ఎఫెక్ట్స్ ప్రధానాకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. ఈ నేపథ్యంలో టీజర్ ఎప్పుడొస్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం అక్టోబర్ 12న దసరా పర్వదినం సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో ప్రేక్షకులకు విశ్వంభర ప్రపంచాన్ని పరిచయం చేస్తారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



## నా 'ఎక్స్' అకౌంట్ హ్యాక్ అయ్యింది

కోలీవుడ్ స్టార్ నటి నయనతార తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా హ్యాక్ అయినట్లు తెలిపింది. తన అకౌంట్ నుంచి వచ్చే సందేశాలకు కానీ, ట్వీట్లకు కానీ స్పందించకండి అంటూ నయనతార ఎక్స్ వేదికగా రాసుకోచ్చింది. తన అకౌంట్ హ్యాక్‌పై సైబర్ పోలీసులకు కంప్లయింట్ చేశానని త్వరలోనే మీ ముందుకు వస్తానని వెల్లడించింది. ఈ మధ్య సినీ ప్రముఖుల సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. గత నెల బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. నయనతార సినిమాల విషయానికి వస్తే.. గతేడాది జవాన్, అన్నపూరణి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. ప్రస్తుతం టెస్ట్ సినిమాతో పాటు తని ఒరువన్ పార్ట్ 2, మన్ననగట్టి 1960, డియర్ స్టూడెంట్స్ అనే సినిమాలో నటిస్తుంది.



## పీరియాడికల్ మట్కా

వరుణ్‌తేజ్ నటిస్తున్న పీరియాడికల్ పాన్‌ఇండియా మూవీ 'మట్కా'. కరుణకుమార్ దర్శకత్వంలో డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో శరవేగంగా జరుగుతున్నది. కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుపుకునే ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. ఈ సినిమాలో వరుణ్ డిఫరెంట్ మేకోవర్‌లో కనిపించనున్నారని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాఫీగా జరుగుతున్నాయనీ, ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నవీన్‌చంద్ర, సలోని, అజయ్‌ఘోష్, కన్నడ కిశోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఎ.కిశోర్‌కుమార్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: వైరా ఎంటైర్టైన్మెంట్స్, ఎస్.ఆర్.టి. ఎంటైర్టైన్మెంట్స్.

## సిల్లీ విషయాలు పట్టించుకోను సమయం వృథా చేసుకోను రకుల్ ప్రీత్‌సింగ్

ఇండస్ట్రీలో ఒక స్టార్‌కిడ్‌కు లభించినంత తేలిగ్గా మిగతావాళ్లకు అవకాశాలు రావు. అది వాళ్ల గొప్పతనం కాదు. వారి తల్లిదండ్రుల కష్టం.' అన్నారు ఢిల్లీ భామ రకుల్ ప్రీత్‌సింగ్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నెపోటిజానికి సంబంధించిన ప్రశ్న రకుల్‌కి ఎదురైంది. దీనిపై ఆమె ఆసక్తికరంగా స్పందించారు. ఇండస్ట్రీలో బంధుప్రీతి ఉన్న మాట వాస్తవం. దీనివల్ల అవకాశాలు కోల్పోయిన వారిలో నేనూ ఒకదాన్ని. అయితే.. నేను సైనికుడి కూతుర్ని. నాన్న సలహాలు, సూచనలతో ఎదిగిన దాన్ని. సిల్లీ విషయాల గురించి ఆలోచించి సమయం వృథా చేసుకునే తత్వం కాదు నాది. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. ఆ సినిమాలు మనవి కావు.. అనుకొని ముందుకు సాగా. ఏం చేస్తే వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెట్టా. ఆ వ్యక్తిత్వమే నన్ను నిలబెట్టింది. గొప్ప పాత్రలు పోషించేలా చేసింది' అంటూ చెప్పుకొచ్చింది రకుల్. ప్రస్తుతం ఆమె అజయ్‌దేవగణ్‌తో 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నది.



## టాలీవుడ్‌లో సరికొత్త కాంబినేషన్



టాలీవుడ్‌లో ఎప్పటికప్పుడు కొత్త కొత్త కాంబినేషన్లు షూరు అవుతుండటం పరిపాటే. శేఖర్‌కమ్ముల దర్శకత్వంలో నాని నటించనున్నట్టు ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కెర్లు కొడుతున్నది. ప్రస్తుతం శేఖర్‌కమ్ముల 'కుబేర' సినిమాతో బిజీగా ఉన్నారు. ధనుష్ హీరోగా, నాగార్జున ప్రత్యేకపాత్రలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి.

సాధారణంగా ఓ సినిమా చేస్తున్నప్పుడు శేఖర్‌కమ్ముల మరో సినిమాపై దృష్టి పెట్టరు. అయితే.. శేఖర్ తన పంథా మార్చారని, ఏకకాలంలో రెండుమూడు కథల్ని సిద్ధం చేస్తున్నారని, ఈ క్రమంలోనే ఆయన నానికోసం కథ రెడీ చేసినట్టు సమాచారం. నాని కూడా శేఖర్ దర్శకత్వంలో నటించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారట. ఈ చిత్రంలో సాయిపల్లవి కథానాయికగా నటిస్తే బావుంటుందని శేఖర్‌కమ్ముల భావిస్తున్నట్లు వినికిడి. శేఖర్‌కమ్ములతో ఇప్పటికే సాయిపల్లవి రెండు సినిమాలు చేసింది. అలాగే నానితో ఎంసీఏ, శ్యాంసింగరాయ్ సినిమాలు చేసింది. ఈ ప్రాజెక్ట్ ఓకే అయితే.. నాని, శేఖర్‌కమ్ములతో సాయిపల్లవి పనిచేసే మూడో సినిమా ఇదే అవుతుంది.

## ఆ పాటలో నటించే తార ఎవరు?

'పుష్ప2' డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న కారణంగా నిర్మాణం విషయంలో దర్శకుడు సుకుమార్ వేగం పెంచారు. ఇప్పటికే ఫస్టాఫ్ ఎడిటింగ్ వర్క్ పూర్తయిందని తెలుస్తున్నది. ఇక సెకండాఫ్‌కు సంబంధించిన ఓ ఐటమ్ పాటతో సహా 20 రోజులు వర్క్ పెండింగ్‌లో ఉందని సమాచారం. ఫహాద్ ఫాజల్‌కు సంబంధించిన కీలకసన్నివేశాలు ఈ 20రోజుల్లోనే పూర్తిచేస్తారట. ఐటమ్ సాంగ్ రికార్డింగ్ పూర్తయిందనీ, చిత్రీకరణ మాత్రం బ్యాలెన్స్ ఉందని, ఈ పాటలో నటించే తార ఎవరు? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని యూనిట్‌వర్గాలు చెబుతున్నాయి. వచ్చే నెల తొలివారం నాటికి షూటింగ్ వర్కంతా పూర్తి చేయాలనే దృఢ నిశ్చయంతో సుకుమార్ ఉన్నారట. మొత్తంగా అల్లు అర్జున్ అభిమానులకు ఈ సినిమా విందుభోజనంలా ఉంటుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.




## దేవర గేమ్ ఆఫ్ థ్రోన్స్ కంటే పెద్దది

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ యాక్టర్లలో ఒకడు నందమూరి కళ్యాణ్ రామ్. ఓ వైపు నటుడిగా.. మరోవైపు నిర్మాతగా కొనసాగుతూ సక్సెస్‌ఫుల్‌గా కెరీర్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న చిత్రం దేవర జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. కొరటాల శివ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తారక్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. కాగా కళ్యాణ్ రామ్ దేవర గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. నాకు దేవర గేమ్ ఆఫ్ థ్రోన్స్ (పాపులర్ ఇంగ్లీష్ సిరీస్) కంటే పెద్దది. దేవర భారతీయ సిల్వర్ స్క్రీన్‌పై ఉత్తమంగా ఉంటుంది. ఈ సినిమా కోసం మేమంతా 40 అడుగుల లోతులో ట్యాంక్‌ను తవ్వి.. నీటి అడుగుభాగంలో వచ్చే సన్నివేశాలను చాలా విస్తృతంగా చిత్రీకరించాము. గత ఏడాది కాలంగా దేవర తప్ప మరే సినిమాలో పని చేయని సాబు సిరిల్ వేసిన సెట్‌పీస్ చూస్తే మీరతా ఆశ్చర్యపోతారు. తమ్ముడు జూనియర్ ఎన్టీఆర్ కష్టం దేవర సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లిందంటూ చెప్పుకొచ్చాడు. దేవరలో సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తున్నాడు. జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# మిల్లుల్లో మెక్కుడు...గోదాంలో బుక్కుడు.. ఎపిసోడ్-2




# గోదాం....







# గోల్ మాల్!




# నేటిధాత్రి వార్తకు 12 గంటల వ్యవధిలో కదిలిన యంత్రాంగం

- వెంటనే ఎంక్వైరీకి ప్రభుత్వ ఆదేశాలు
- నేటిధాత్రి కథనంతో ఉలిక్కిపడిన పౌరసరఫరాల శాఖ.
- కమిషనర్ నుంచి కలెక్టర్‌కు ఆదేశాలు.
- సివిల్ సప్లయ్ అధికారులపై కలెక్టర్ సీరియస్.
- అధికారులలో మొదలైన ఆందోళన.
- గతంలో ఇచ్చిన రిపోర్ట్ కరక్టే అంటే ఓ తంటా!
- కొత్త రిపోర్ట్ ఇస్తే ఉద్యోగాలకు గుదిబండ!
- అడకత్తెరలో ఇరికిన ఉద్యోగులు.
- హుటాహుటిన రహస్యంగా గోదాం పరిశీలనకు రంగంలోకి దిగిన అధికారులు.
- నివేదిక ఎప్పుడు ఇస్తారు?
- ఎంత కాలంలో రిపోర్ట్ తయారు చేస్తారు!
- జాప్యం చేసి చేతులు దులుపుకుంటారా!
- ఈ సమస్య ఒక్క జిల్లాది కాదు.
- ఏ ఒక్క మిల్లర్ సుద్దపూస కాదు.
- ఇంత కాలం గుట్టుగా సాగింది.
- నేటిధాత్రి దృష్టికి రావడంలో వెలుగులోకి వచ్చింది.
- నేటిధాత్రి పరిశోధనలో విస్తుపోయే అంశాలున్నాయి.
- తెలంగాణ వ్యాప్తంగా కొన్నేళ్లుగా గుట్టుగా సాగిస్తున్నారు.
- ప్రభుత్వాన్ని నిండా ముంచుతున్నారు!
- ఈ వ్యవహారం అధికారులకు తెలియకుండా జరుగుతున్నది అసలే కాదు.
- అధికారుల పూర్తి సహకారంతోనే జరుగుతున్న దోపిడీ.
- అదే శాఖ అధికారులతో ఎంక్వైరీ అంటే దొంగల చేతికి తాళాలివ్వడమే.
- ఇంత కాలం మిల్లర్ల అక్రమ సంపాదనకు సహకరిస్తున్నదే అధికారులు.
- ప్రభుత్వం పూర్తి స్థాయి దృష్టి పెడితే తప్ప ప్రక్షాళన కాదు.
- ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు ఖజానాకు చేరవు.
- మిల్లర్లు చెబుతున్న మాటలు బూటకాలు.
- నష్టపోతున్నామన్న మాటలు నిజం కాదు.
- ప్రభుత్వం ఉదారతను అలుసుగా తీసుకున్నారు.
- దోపిడీకి ఎగబడి కోట్లు గడిస్తున్నారు.
- ప్రభుత్వానికి మాయమాటలు చెబుతున్నారు.
- అధికారుల సహకారంతో బియ్యం బుక్కేస్తున్నారు.
- లెక్కలకు సున్నా చుట్టేస్తున్నారు.
- రాష్ట్రవ్యాప్త మిల్లర్ల బాగోతాలు త్వరలో

హైదరాబాద్,నేటిధాత్రి: రెండు రోజుల క్రితం నేటిధాత్రి దినపత్రికలో వచ్చిన గోదాం..గోల్ మాల్ కథనానికి పౌరసరఫరాల శాఖ వెంటనే స్పందించింది. రైస్ మిల్లర్లు సాగిస్తున్న అక్రమ దందాపై దృష్టి సారించింది. నేటిధాత్రిలో వచ్చిన కథనానికి ఒక్కసారిగా మిల్లర్ల వ్యవస్థ ఉలిక్కిపడింది. వార్తను చూసిన వెంటనే శాఖ కూడా స్పందించడంలో కొందరు మిల్లర్లకు పాలుపోలేని పరిస్ధితి వచ్చేసింది. ఆ కథనం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పౌరసరఫరాల కమీషనర్ వెంటనే వరంగల్ జిల్లాకు కలెక్టర్‌కు ఎంక్వారీకి ఆదేశాలు జారీ చేశారు. జరిగిన దానిని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులపై సీరియస్ అయినట్లు సమాచారం. రైస్ మిల్లులు సాగిస్తున్న అక్రమాలపై వెంటనే రిపోర్టు రూపొందించాలని కలెక్టర్ ఉద్యోగులు ఎంకౌరీ చేయాలని ఆదేశాలిచ్చారు. దాంతో పౌరసరఫరాల శాఖ అధికారుల్లో ఆందోళన మొదలైంది. కాకపోతే ఎవరికీ తెలియకుండా మళ్లీ గోదాం పరిశీలనకు వెళ్లినట్లు తెలిసింది. కాని దానిపై వివరాలు గోప్యంగా వుంచుతున్నారు. రైస్ మిల్లర్లు ఈ రకంగా కూడా ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారన్న సంగతి వెలుగులోకి వచ్చింది. ఒకరి గోదాంలో వున్న వడ్ల బస్తాలను ఇతర మిల్లుల యజమానులు మావే అంటూ అదికారులకు చూపించడం జరగుతోంది. అదే నిజమని అదికారులు నమ్మి రిపోర్టు తయారు చేయడం జరగుతోంది. అసలు విషయమేమిటంటే జిల్లా పౌరసరఫరా అదికారులకు ఆ గోదాం ఎవరిదో తెలుసు.

## ఏఏ మిల్లులు అదే గోదాం బస్తాల లెక్కలు కాగితాల మీద రాస్తున్నారని తెలుసు.

పూర్తిగా పౌరసరఫరాల శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుండడం గమనార్హం. ఇక్కడ ఎంక్వైరీ అదికారుల కళ్లు గప్పడమనేది ఏదీ లేదు. అంతా బహిరంగ రహస్యమే. కాకపోతే నేటిధాత్రి వార్తను చూసి అధికారులు కూడా ముక్కున వేలేసుకుంటున్న నటిస్తున్నారు. మిల్లర్లంతా అదే గోదాంను చూపిస్తున్నా, అవే బస్తాలను లెక్కలోకి తీసుకుంటున్నారు. మిల్లర్లు ఇచ్చే సొమ్ముకు ఆశపడి ప్రభుత్వాన్ని పూర్తిగా మోసం చేస్తున్నారు. మిల్లర్లకు కోట్లు దోచిపెడుతున్నారు. అధికారుల లక్షలు కాజేస్తున్నారు? ఇదంతా ఏళ్ల తరబడి సాగుతున్న తంతే. కాని ఉన్నతాధికారుల దాకా ఈ విషయం పొక్కకుండా అతి జాగ్రత్తగా ఇంత కాలం మిల్లర్లు, అధికారులు మోసం చేస్తూ వస్తున్నారు. మిల్లర్ల పలుకుబడి ముందు అధికారులు కూడా ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. రాజకీయాలతో సంబంధం వున్న మిల్లర్లు ప్రభుత్వాలను కూడా ప్రభావితం చేస్తుంటారు. మిల్లర్ల అక్రమాలపై రిపోర్టులు తయారు చేయలేక, అదికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మిల్లర్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే తమ కొలువులకు ఇబ్బందులు ఎదురౌతాయన్న భయంకూడా వారిలో వుంటుంది. కాకపోతే ఇప్పుడు మొదటికే మోసం వచ్చే పరిస్ధితిని అధికారులు కొని తెచ్చుకున్నారు. స్వయంకృతాపరాధంతో కొలువులకు ఎసరు తెచ్చుకున్నారు. ఒక్కసారి బయపడితే ఎల్ల కాలం భయపడాల్సివస్తుందన్న నిజాన్ని గ్రహించలేదు. తాత్కాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు కూడా మిల్లర్లకు వంత పాడుతూ వచ్చారు. వారు చెప్పింది రాసుకుంటూ పోయారు. ఇప్పుడు ఇరుక్కుపోయారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా వుంది. రహస్యాలన్నీ దాచింది, మిల్లర్లను ప్రోత్సహించింది అధికారులే అన్నది తేటతెల్లమైంది.

## ఇప్పుడు అదికారులు కూడా తప్పించుకోలేని పరిస్ధితి.

సహజంగా పౌరసరఫరాల శాఖలో ఏం జరుగుతుందన్నది మూడో కంటికి తెలియకుండా జరిగిపోతుంది. అందుకే ఎన్ని అక్రమాలు చేసినా చెల్లుతుందని మిల్లర్లు భావిస్తుంటారు. శాఖ అదికారులు సహకరిస్తూ పోతుంటారు. కాకపోతే గుడితోపాటు, గుడిలో లింగాన్ని మింగేసే పరిస్ధితికొచ్చారు. అసలు మిల్లులే లేని వాళ్లకు కూడా అధికారులు సహకరించడం నేరం. వారికి సహకరించి అవినీతికి పాల్పడడం అంతకన్నా పెద్ద నేరం. అయితే ఇది ఒక్క వరంగల్ జిల్లాకే పరిమితమైన దందా కాదు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగా సాగుతున్న దందా. అందుకే ఒక్కసారిగా తెలంగాణ వ్యాప్తంగా వున్న అధికారుల్లో గుబులు మొదలైంది. వరంగల్‌లో గోదాం..గోల్ మాల్ పై అధికారులు మరోసారి తనీఖీలు నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఆ నివేదిక తయారు చేసేందుకు ఎంత కాలం తీసుకుంటారనేది ఇప్పుడు వేచి చూడాల్సిన అంశం. ఎందుకంటే ఇప్పటికిప్పుడు నివేదిక తయారు చేసే అవకాశం లేదు. గతంలో తనిఖీ చేసిన అధికారులే మళ్లీ నివేదిక తయారు చేయాల్సి వుంటుంది. గతంలో గోదాంను సందర్శించి తనిఖీ నిర్వహించి, బస్తాలు లెక్కవేసి మరీ రిపోర్టు తయారు చేశారు. మరి ఇప్పుడు ఆ బస్తాలు సంబందిత మిల్లర్‌వి కాదని తేలిస్తే ఒక తంటా ఎదురౌతుంది. తమకు తప్పుడు సమాచారమిచ్చారని ఒక వేళ అధికారులు మభ్యపెట్టాలని చూసినా, మిల్లర్లు ఊరుకోరు. తప్పుడు నివేదిక అప్పుడు తయారు చేశామని అధికారులు అంగీకరించలేరు. అందుకే కొంత కాలయాపన జరిగే అవకాశం వుంది. పై స్ధాయి నుంచి కింది స్ధాయి వరకు మేనేజ్ చేసుకునే సమయం కూడా చిక్కుతుంది. నివేదిక తయారు కోసం ఎంత సమయం తీసుకుంటారనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. అటు కమీషనర్ గాని, ఇటు జిల్లా కలెక్టర్ ఒత్తిడి తేస్తే తప్ప నివేదిక వీలైనంత తొందరగా పూర్తి కాదు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే గాని ఇలాంటి దందాలు ఇంకా ఎక్కడెక్కడ జరుగుతున్నాయన్నదానిపై దృష్టి పెట్టొచ్చు. పౌరసరఫరాల శాఖలో జరుగుతున్న ఈ వ్యవహారంపై అదే శాఖకు చెందిన అధికారుల చేత విచారణ జరిపిస్తే దొంగల చేతికి తాళాలిచ్చినట్లే అని ప్రజలు అంటున్నారు. ఆ శాఖలో జరగుతున్న అక్రమాలపై ప్రత్యేక నిఘా వ్యవస్ధను ఏర్పాటు చేయాలంటున్నారు. లేకుంటే ఈ అక్రమ దందాను ప్రోత్సహించినట్లే ప్రభుత్వం ప్రోత్సహించినట్లే అవుతుంది. పూర్తి స్ధాయిలో ప్రభుత్వం దృష్టి సారించి విచారణ జరిపిస్తే గాని మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు కావు. పెండింగ్ బిల్లులకు మోక్షం రాదు.






## ఇంత పెద్ద ఎత్తున తంతును నిర్వహిస్తూనే మిల్లర్లు ఎప్పుడూ నష్టపోతున్నామని పదే పదే చెబుతుంటారు.

దాంతో ప్రభుత్వానికి మిల్లర్ల లోగుట్టు దందా తెలియక ప్రభుత్వం వారిపై ఒత్తిళ్లు తెచ్చే ప్రయత్నం చేయదు. ప్రభుత్వాలు చూపే ఉదారతను అలుసుగా తీసుకున్న మిల్లర్లు ఇలా అక్రమ దందాకు తెరతీశారు. అక్రమ దోపిడీకి ఎగబడి ఏటా కోట్ల రూపాయులు దిగమింగుతున్నారు. తెలంగాణలో ప్రభుత్వాలు ఇచ్చినంత స్వేచ్ఛ ఏ రాష్ట్రంలో మిల్లర్ల లేవు. మిల్లర్ల నుంచి ఎలాంటి డిపాజిట్లు తీసుకోవడం లేదు. కాని పొరుగు రాష్ట్రాలలో ఎక్కడైన మిల్లర్లకు తీసుకున్న వడ్లపై డిపాజిట్లు తీసుకుంటారు. కాని తెలంగాణలో మిల్లర్లకు డిపాజిట్లు లేని వెసులుబాటు కల్పించారు. దాంతో మిల్లర్లు ప్రభుత్వం ఇచ్చిన వడ్లను ఇష్టానుసారం అమ్ముకుంటున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రాలలో మిల్లింగ్‌లకు ఇచ్చే రాయల్టీ తెలంగాణలో ఇవ్వడం లేదన్న సాకుతో తాము చాల నష్టపోతున్నామని కుంటి సాకులు చెబుతూ ప్రభుత్వం మీద నెపం నెట్టేస్తుంటారు. సానుభూతి పొందుతుంటారు. కాని అసలు లోగుట్టు ప్రజలకు తెలియదు. తెలంగాణ కొత్త రాష్ట్రంలో మిల్లర్లను ప్రోత్సహించాలన్న మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు వారికి డిపాజిట్లు లేని వెసులుబాటు కల్పించింది. అదే మిల్లర్లకు వరంగా మారింది. అక్రమ దందాలకు ఆస్కారం కల్పించినట్లైంది. ఏకంగా మిల్లులు లేకున్నా కొందరు మిల్లర్లుగా చెలామణి అయ్యేందుకు దోహదపడుతోంది. వారు కూడ మిల్లర్ల అవతారం ఎత్తేందుకు ఉపయోగపడింది. అందుకే వారు ఇష్టారాజ్యంగా ప్రభుత్వానికి తెలియకుండానే బియ్యం అమ్ముకుంటున్నారు. ప్రభుత్వానికి మాయ మాటలు చెప్పి బకాయిలు ఎగ్గొడుతున్నారు. పూర్తిగా అధికారుల ఆశీస్సులతో ఎవరికి వారి అందిన కాడికి బియ్యం బుక్కేస్తున్నారు. అధికారులు లెక్కలకు సున్నా చుట్టి, మిల్లర్లకు మేలు చేస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999